

పదవీ విరమణ పొందిన ఇన్‌ఛార్జీ కలెక్టర్‌ను సన్మానిస్తున్న సీపీ

పెద్దపల్లి ఇన్‌ఛార్జి 'కలెక్టర్' పదవీ విరమణ

కలెక్టర్‌ను సన్మానించిన రామగుండం సీపీ

వివరాలు 2 లో

మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి- మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం 1 జనవరి | 2018 | పేజీలు : 16



న్యూ... జోష్

- జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ 2018 వేడుకలు
- విద్యుత్ కాంతులతో జిగేల్‌మన్న జిల్లాలు
- వాడవాడలా యువత కేరింతలు, టపాసుల మోత
- కళకళలాడిన దుకాణ సముదాయాలు
- మందుబాబులతో కిటకిటలాడిన... మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు
- అర్ధరాత్రి పొద్దుపోయే వరకు రస్తాల్లో వాహనాల రద్దీ

గడిచిన కాలమానికి (2017) వీడ్కోలు పలుకుతూ.. నూతన ఆంగ్ల సంవత్సరానికి ఉమ్మడి జిల్లాల వాసులు ఘనంగా స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నలు, పెద్దలు ఇలా ప్రతి ఒక్కరు ఆదివారం అర్ధరాత్రి పొద్దుపోయే (సోమవారం తెల్లవారు ఝాము) వరకు ఉత్తేజపరమైన వాతావరణంలో గడిపారు. ఇల్లు, వీధులు, రహదారులు, వ్యాపార దుకాణ సముదాయాలు, మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, రిస్టార్టులు ఇలా ఎక్కడ చూసిన పండుగ వాతావరణం చోటు చేసుకొంది. ఎవరికి వారే సరికొత్త విధానంతో కొత్త ఏడాదికి వెల్కమ్ చెబుతూ సంబురాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. శుభాకాంక్షలు చెప్పుకుంటూ అలైబలై చేసుకన్నారు.

రాజన్న ఆలయంలో

ప్రత్యేక పూజలు



9 లో

కాగజ్‌నగర్‌లో భారీ చోరీ...

కారులో వచ్చి 68 తులాల బంగారం అపహరణ

మీనాక్షీ జువెల్లర్స్‌లో చోరీ

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

2 లో



ఫింగర్ ప్రింట్లు సేకరిస్తున్న పోలీసులు

కాగజ్‌నగర్‌లో భారీ చోరీ...

కాగజ్ నగర్ డిసంబర్ 31 మనం న్యూస్ : అర్ధరాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో కుమ్రంభీం జిల్లా కాగజనగర్ పట్టణంలో శనివారం మీనాక్షి జువెల్లర్స్‌లో భారీ చోరీ జరిగింది. దుండగులు 68 తులాల బంగారాన్ని ఎత్తుకెల్లారు. దీంతో రూ 90 లక్షల వరకు నష్టం వాటిల్లింది. స్థానిక పట్టణ వాసుల కథనం ప్రకారం శనివారం రాత్రి కారులో వచ్చిన నలుగురు దొంగలు ప్రధాన రహదారి పక్కన ఉన్న మీనాక్షి జువెలర్స్‌పై కన్ను వేశారు. తమతో తెచ్చుకున్న రాడ్లతో స్వెటర్ తాళాలు పగలగొట్టి జువెలర్స్‌లోకి ప్రవేశించిన వారి అందులో ఉన్న 68 తులాల బంగారాన్ని ఎత్తుకెల్లారు. దొంగలు జువెల్లర్స్‌లోకి ప్రవేశించినట్లు గమనించిన వాచ్‌మెన్ కేకలు వేయడంతో అప్పటికే వారు తమ పనిని కానిచ్చి వెళ్లిపోయ్యారు. ఆదివారం ఉదయం సంఘన స్థలాన్ని కుమ్రంభీం ఎస్పీ క ల్మేష్వర్ సింగన్‌వార్, కాగజ్‌నగర్ డిఎస్పీ సాంబయ్య, సిఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు. సంఘటన ప్రాంతాన్ని క్షున్నంగా పరిశీలించారు.చుట్టుపక్కల ఉన్నవారిని ప్రశ్నించారు. గాడ్‌స్కాడ్, క్లూస్ టీంని రంగంలోకి దింపి ఫింగర్ ప్రింట్ సేకరించారు. త్వరలో నిందుతులను పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు. బంగారం దుకాణంలో 82 తులాల బంగారం చోరికి గురైందని, రూ 1.80కోట్ల విలువ ఉంటుందని తెలిపారు. భాదితుడు కొపిపాక శేఖర్ వద్ద నుండి పిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. అనువు అనువు గాలింపు చేసి దొంగలను పట్టుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

పనిచేయని సిసి కెమరాలు...

ప్రతి దుఖానంలో సిసి కెమరాలు ఏర్పాటు చేసుకొవాలని పోలీసులు చెప్పు చున్నారు. అయితే మీనాక్షి బంగారం దుకాణంలో సిసి కెమరాలు ఉన్నప్పటికి గత పదిహేను రోజుల నుండి సిసి కెమరాలు పనిచేయకపోవడంతో సిసి పుటేజులు లభించలేదు. ఇది దొంగలకు అదునుగా మారింది. సిసి కెమరాలు పనిచేసి ఉంటే దొంగలు దొరికే వారని పట్టణవాసులు అంటున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో పోలీసులు ఏర్పాటు చేసిన సిసి కెమరాలు కేవలం ప్రధాన కుడలిలోనే ఏర్పాటు చేశారు. దీంతో దొంగల పని సులువుగా మారుతుంది.

కాగజ్‌నగర్‌లో ఎక్కువౌతున్న దొంగతనాలు...

కాగజ్‌నగర్ పట్టణంలో దొంగల బెడత రాను రాను ఎక్కువౌతుంది. గత రెండు నెలల క్రింతం ఒక రైస్‌మిల్‌లో పట్టపగలు పదహారు లక్షలు చోరి చేశారు. అయితే వారిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నప్పటికి మరో దొంగతనం జరిగింది. ఆసంఘటన నుండి పట్టణ వాసులు కోలుకొక ముందే మీనాక్షి జువెలర్స్‌లో దొంగతనం జరిగింది. దీంతో కాగజ్‌నగర్ పట్టణ వాసుల ఆందోళన చెందుతున్నారు.







పశువులకు టీకాలు..



బెజ్జూర్ డిసంబర్ 31 మనం న్యూస్ : బెజ్జూర్ మండలంలోని సల్గుపెల్లి గ్రామంలో పశువైద్యాదికారి దన్‌రాజ్ ఆద్వర్యంలో ఆదివారం పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేశారు. 354 పశువులకు ఈ టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ముందస్తు జాగ్ర త్తల్లో భాగంగా ఈ టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని గ్రామాల్లో పర్యటించి పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వేశ్వర్, రైతులు ఉన్నారు.

పెద్దపల్లి ఇన్‌ఛార్జి 'కలెక్టర్' పదవీ విరమణ

పెద్దపల్లి,ప్రతినిధి,మనం న్యూస్; ఉమ్మడి కరీంనగర్ నుండి కొత్తగా ఏర్పడ్డ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడి పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ పొందిన కలెక్టర్ ప్రభాకర్ రెడ్డిని ఆదివారం పలువురు ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ ఎల్ రాజయ్య, గ్రంథాలయ ఛైర్మన్ రఘువీర్‌సింగ్, రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్ జిత్ దుగ్గల్ , జిల్లా రెవెన్యూ, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు ఘనంగా సత్కరించారు. ఎనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వాహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 1985 డిసెంబర్28న రెవెన్యూశాఖలో చేరి అనేక బాధ్యతలను చేపట్టినట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో పలు హోదాలలో పని చేసినట్లు వివరించారు. ఇంఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించునున్నారు.

2017 వీడ్కోలు వేడుకలు

మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 31, (మనం న్యూస్) : 2017 సంవత్సరం ముగిసిన సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఆది వారం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. డిసెంబర్31 ఆదివారం రావడం వల్ల పట్టణంలోని మటన్, చికెన్, ఫిష్ మార్కెట్లు ఉదయం 6 గంటల నుండే సందడిగా మారాయి. అదే విధంగా పట్టణంలోని పార్కులు, చుట్టుప్రక్కల గల గాంధారీ వనం తదితర ప్రాంతాలలో యువత ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. పట్టణంలోని బార్లు, వైన్స్ మందుబాబుల సందడితో కిక్కిరిసిపోయాయి. ఏటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పట్టణంలోని ముఖ్య కూడల్ల వద్ద బందోబస్తు నిర్వహించి నప్పటికిని మందు ప్రియులు తమ విందును, వినోదాలను కొనసాగించారు. కొని ప్రాంతాలలో డిజె పాటలతో కేరింతలు కొడుతూ యువత నృత్యాలు చేశారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు ఆయా ప్రాంతాలలో కేక్‌లను కట్ చేసి నూతన సంవత్సరం 2018ని ఆహ్వానిస్తూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కౌలు రైతు ఆత్మహత్యా యత్నం

మంచిర్యాల,డిసెంబర్ 31, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రం లోని లక్షెట్టిపేట మండలానికి చెందిన చెందారం గ్రామస్తులు బాబులాల్, అతని భార్య కౌలుకు తీసుకున్న వ్యవసాయ భూమిలో వరి పండలేదని దిగు లు చెంది శనివారం రాత్రి మోనోపాస్ఫెట్ క్రిమిసంహారక మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ మేరకు మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుప్రతికి తరలించగా అతని భార్య (22) చికిత్స పొందుతూ మృతి చెం దింది. బాబులాల్ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నాడు.

అడవిపదిరలో పశువుల పాక దగ్ధం

వీర్నపల్లి, మనం న్యూస్: వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో భూక్యా రెగ్యా పశువుల పాక దగ్ధమైన సంఘనటలో రూ.లక్షకు పైగా ఆస్తినష్టమైంది. గుర్తు తెలియని వ్యకి తప్పతాగి సిగిరెట్ నిప్పుతో గడ్డివాముకు నప్పంటినట్లు భావిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వెంటనే నష్ట పరిహారం అందించి ఆదుకోవాలన గ్రామ సర్పంచి లచ్చయ్య, ఎంపిటిసి ఎడ్ల మణెమ్మ సాగర్, టిఆర్ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, బాస్కర్, రాజిరెడ్డి తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

గిన్నిస్ బుక్ అర్హత సాధించిన రమేష్ రాజా



విన్యాసాల దృశ్యాలు

మందమర్రి,డిసెంబర్29(మనం న్యూస్): రియల్ ఫైటర్‌గా గిన్నిస్ బుక్ అ ర్హాత సాధించి పేదరికం వెంటాడుతున్నప్పటికి పోరాటమే తన ఊపిరిగా రికా ర్డులే తన శ్వాసగా రియల్ విన్యాసాలు చేస్తు ప్రపంచ తెలుగు బుక్ ఆఫ్ రికార్డు తో పాటు తెలంగాణ రికార్డు సాధించి గిన్నిస్ బుక్ రికార్డు కోసం అనునిత్యం రియల్ సాహసాలు చేస్తు ముం దుకు సాగుతున్నా రమేష్ రాజా. మందమర్రి పట్ట ణంలోని కడు నిరు పేద కుటుంబానికి చెందిన తోట వెంకటి,కమలల దం పతుల తృతియ కు మారుడు రమేష్ రాజా ఆణిముత్యంమై మంద మర్రి ఖ్యాతి ని తన సాహస విన్యాసాలతో ప్రపం చానికి చాటి చెప్పలనే పట్టుదలతో బయం మనిషిని కృంగదీస్తుంది,ధైర్యం మనిషిని గొప్ప వాన్ని చేస్తుందనే సిద్ధాంతాఇన్ని నమ్మిన రమేష్ రాజా తన బాల్యం నుండే తనకు దేశం గర్వించే విధంగా ముందుకు పోవలనే ఆశయంతో తన పదవ యేటనుండె మార్షల్ ఆర్ట్స్‌ద్వారా తన ప్రతిభను చాటుకోవాలని మార్షల్ ఆర్ట్స్‌లో కఠోర దీక్షపూని బ్లాక్ బెల్ట్ సాధిం చే స్థాయికి ఎదిగి దానితో ఆగకుండ తనకంటు ఒక ప్రత్యేక స్థానం సా ధించలనే ఆశయంతో సహసమే ఊపిరిగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అతి ప్రమాధ కరమైన విన్యాసాలను చేయటమే ఊపిరిగా ఒల్లు పు లకరించే విన్యాసాలతో తన ఉనికిని చాటుతున్న సాహసవీరుడు రమేష్ తన స్నెహితు లు అందిం చిన ఆర్ధిక సహయంతో ముందుకు వెళుతూ నేటికి పోరాడుతు లక్ష్యసాదన కోసం అహర్నిశలు శ్ర మించటం ఆయన పట్టుదలకు నిదర్శనం అతను చేసిన వినాసాలు అన్ని ఇన్ని కాదు చేతి వేళ్లపై నుండి బస్సు, ట్రాక్టర్, లారి లాం టి బారీ వాహ నాలను ఎక్కించుకోవటం అంతే కాకుండా చేతుల క్రింద పగి లిన గాజు ముక్క లను ఉంచుకోని



ఎక్కించు కోవటం విశేషం అలాగే చాతిపై 70 కిలోల బరువుగల బండరాళ్లను పెట్టుకోని సుత్తితో పగులకొట్టుకోవటం,రైల్వే పట్టాపై తల కిందులు గా చేతులపై నడవటం వంతెన మెట్లు చేతులతో ఎక్కడం దిగటం పొట్టపై నుండి ట్రాక్టర్లు,కార్లు పైనుండి వ్యాన్లు పోనియ్యటం అంతే కాకుండ జిమ్నాస్టిక్,స్టంట్స్‌తో పాటు ప్రమాద కరమైన కత్తి సాము, నాంచాక్ తిప్పటం లాంటి మార్షల్ ఆర్ట్స్ అలవోకగా చేయాటం అలవర్చు కున్నాడు.ఇతని సాహసాలు గుర్తించి పలు టెలివిజన్ చానాల్స్‌లో అతని విన్యాసాలను ప్రదర్శించారు ఈటివిలో అసా ధ్యులు ,జెెర,జెమినిలో సాహసం చేయార డింబకా,ఎన్‌టివిలో కిక్కుందా,జీ తెలుగులో అద్భుతం,విస్సాలో ద మ్ముందా లాంటి



ప్రదర్శనలు చేసి ప్రజల మన్ననలు పొందాడు.అతని ప్రతిభ ను గుర్తించిన ఆధికారులు సైతం అబ్బురపోయి అతన్ని అభినం దించి పలు కార్యక్రమాలాలో సన్మానించి సత్కరించారు.ఇప్పటికైన అతని సాహసాలను గుర్తించి రాష్ట్రప్రభుత్వం అతని కళను గుర్తించి ప్రోత్సాహం అందించినట్లయితే తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ రికార్డు లకు గుర్తిం చు అవకాశం ఉంది.

ప్రభుత్వం గుర్తింపు తోడ్పాటు అందించాలి.. రమేష్ రాజా

ప్రభుత్వం గుర్తించి ఆదుకుంటే తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబె ట్టిందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండ కఠోర విన్యాసాలతో ఆకట్టు కుంటానని, ఆర్ధికంగా నిలదొక్కుకునే స్థాయి లేక ముందుకు వెళ్ళలేక పోతు న్నానని, ఒకవేళ ప్రభుత్వం కానీ, మరెవరైనా ఆర్ధిక సహయం అందించ నట్లయితే తనలో ఉన్న ప్రతిభను అందరికి పంచి, దేశ స్థాయిలో గుర్తింపు తీసుకవస్తానని ఆయన అన్నారు.





‘ఎరువులకూ.. ‘ఆధార్’

-అక్రమాలను నిరోధించేందుకు..
-డీలర్లకు ప్రత్యేకంగా పీఓఎస్ పరికరాలు
-2018 జనవరి 1 నుంచి అమలు

కోనరావుపేట, డిసెంబర్ 31 (మనం న్యూస్):ప్రభుత్వం రైతులకు సబ్సీడీ పై పంపిణీ చేసే ఎరువుల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోకుండా అధికారులు సమయాత్త మయ్యారు. ఎరువుల అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ‘ఆధార్’ లింక్‌ను ప్రవేశపెట్టారు. ఇతర లావాదేవీలు, బ్యాంకు ఖాతాలకు ఆధార్‌ను లింక్ చేసినట్లుగానే రైతులు పొందే సబ్సీడీ ఎరువులకు ఆధార్ ద్వారానే పంపిణీ చేసేందుకు కొత్త సంవత్సరం జనవరి 1 నుంచి అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో నూతన సంవత్సరం పురస్కరించుకోని ఆధార్ లింక్ చేసిన ఎరువుల పంపిణీ ప్రక్రియ చేపట్టనున్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల ఎకరాల వరకు సాగు విస్తీర్ణం జరుగుతుందనీ వ్యవసాయా అధికారుల అంచనా.. సుమారు 1.60 లక్షల మంది రైతులుండగా, ఈ రబీ సీజన్‌లో సుమారు 1.34,000 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగమవుతుదనీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రకారం రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటికే అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇది పక్కదారి పడోతుంది. కొన్ని కంపెనీలు ముడి సరుకు తయారీ కోసం ఈ యూరియాను రైతుల నుంచి తక్కువ ధరలో కొనుగోలు చేస్తున్నాయన్న ఆరోపణతో దీన్ని నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే పీఓఎస్ యంత్రం ద్వారా ఎరువుల విక్రయాన్ని ప్రారంభించనున్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువుల డీలర్లుకు అవగహన కల్పించేలా సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆధార్ కార్డు ఉంటేనే ఎరువులు విక్రయించాలనీ సూచిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం అందిస్తున్న పీఓఎస్ యంత్రాలను వినియోగించుకునేలా అవగహన కల్పిస్తున్నారు. దీని ప్రకారం యంత్రం ద్వారా రైతు వేలి ముద్రను తీసుకొని, ఆధార్ కార్డు వివరాలను నమోదు చేసి ఎరువులు అందజేస్తారు. మాన్యువల్‌గా ఎరువుల విక్రయాలు పూర్తిగా నిషేదించారు. ఎవరైనా అలా విక్రయించినట్లుగా తెలితే వారి విక్రయ అనుమతిని రద్దు చేసే అవకాశం ఉంది.

ఆధార్ వివరాలిస్తేనే రైతుకు ఎరువులు...

ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా వారి ఆధార్ కార్డును వెంట తెసుకెళ్లాలి. పంటలు సాగు చేసే భూమి ఎవరి పేరిట ఉంటాయో ఆ వ్యక్తి ఆధార్ కార్డు అవసరం. వెలి ముద్ర ఆధారంగా వివరాలను నమోదు చేసుకుంటారు. ఒక వేళ ఆ వ్యక్తులు రాలేని పక్షంలో వారి కుటుంబ సభ్యులు వస్తే తమ ఆధార్ కార్డుతో పాటు సంబంధిత భూ యజమాని ఆధార్ కార్డును వెంట తీసుకొనిరావాలి. ఎరువుల దుకాణంలో ఈ వివరాలను అందజేస్తేనే కొనుగోలు చేయగలరు. ఆధార్ కార్డు లేకపోయినా, బినామీ వ్యక్తులు వచ్చినా ఎరువులు పొందడం వీలులేకుండా చర్యలు తీసుకున్నారు.

రైతులకు రాయితీ సద్వినియోగమయ్యేలా...

50 కిలోల బరువున్న ఓ యూరియా బస్తా విలువ సుమారు రూ. 1000 ఉంటుంది. కాగా రూ. 705 సదరు ఎరువు తయారు చేసిన కంపెనీకి ప్రభుత్వం చెల్లిస్తుంది. బస్తా పై దాదాపు 60 శాతానికి పైగా రాయితీ లభిస్తోందన్నామాట. ఈ రాయితీ నేరుగా రైతులకు దక్కితే పెద్దగా ఇబ్బంది ఉండదు. అది పక్కదారి పట్టడం వల్ల ప్రభుత్వం పై అదనపు భారం పడుతోంది. దీన్ని నివారించడానికి ఈ కార్యక్రమం చేపట్టారు. దీని పై పూర్తిగా రైతులకు వ్యవసాయధికారులు అవగహన కల్పించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

ఎస్సీ కాలనీలో దోమలతో సహవాసం

-పట్టించుకోని జీపీ అధికారులు



ఎస్సీ కాలనీలో మురికినీటి కాలువల దుస్థితి

వీర్నపల్లి, మనం న్యూస్:రాజన్న సిరిసల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వివక్షతకు గురవుతుంది. కాలనీలో కాలువలు క్కడికక్కడ పనికి రాకుండా పోయి మురికినీరు నిలిచి పోతుందని వాపోయారు. మురిని నీటి దుర్వా సనతో పాటు దోమలతో ఎళ్ల తరబడి సహవాసం చేస్తున్నా..పట్టించుకునే నాథడే లేదని ఎస్సీ కాలనీ వాసులు ఆరోపించారు. మండ అధికారులు, గ్రామ పంచాయితీ సర్పంచి, కార్యదర్శికి ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్నా.. ఫలితం లేదని తెలిపారు. తమ కానలీ పారిశుద్ద్యం లోపించి నానా అవస్థలకు గురవుతున్నా మన్నారు. వెంటనే కానలీలో మురికినీటి కాలువలను శుద్ధచేసి తమను, తమ కాలనీ వాసులను దోమలు, దుర్వాసనల నుండి కాపాడాలని వేడుకున్నారు.

కాంగ్రెస్ పార్టీతో గెలిచి అధికార పార్టీలో చేరి పెత్తనమా!



మద్దెల రాజయ్య

ముత్తారం,డిసెంబర్31,మనంన్యూస్ : కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ గుర్తుతో ఎంపీటీసీగా గెలిచి అధికార పార్టీలో చేరీ పెత్తనం చెలయిస్తున్నావా..? అని టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పోతుపెద్ది కిషన్‌రెడ్డిని మద్దెల రాజయ్య ఒక ప్రకటనలో ఆదివారం ప్రశ్నించారు. అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నేను పార్ట్‌టైం ఉద్యోగినని అమాయకపు కార్యదర్శిని అడ్డంపెట్టుకొని అధికార పార్టీ బలంతో నాపై అక్రమ కేసు బనాయించారని విమర్శించారు. దినికి అధికార పార్టీ నాయకులను సాక్షులుగా పెట్టుకొని మీ బుద్ధిని బయటపెట్టుకున్నారని ఆరోపించారు. దమ్ముంటే ఎంపీటీసీ పదవికి రాజీనామ చేసి అధికార పార్టీ గుర్తుపై పోటి చేసి గెలుస్తావా..? అంటు సవాల్ విసిరారు. దళిత కూలానికి చెందిన నాపై అగ్రవర్ణకులానికి చెందిన కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడు తున్నాడని విమర్శించారు. తను చేప్పినట్లు వినకపోతే అణగదొక్కే ప్రయత్నం చేయడం మండల ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన బుద్ధి చేప్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఊషన్నపల్లి రైతుల కృతజ్ఞతలు



ఊషన్నపల్లి రైతులు

కాల్వశ్రీరాంపూర్, మనం న్యూస్:కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయితీ పరిధిలోని ఊషన్నపల్లి రైతులు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కొంతకాలంగా పని చేయని ఎస్‌హెచ్78 మినిట్రాన్స్‌ఫార్మర్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ఎండిపోతున్న తప పంటపోలాలు, పంటచేలను కాపాడినందుకు గాను ఎమ్మెల్యే చేసిన సేవలను కొనియాడారు.రైతులు సంజీవరెడ్డి, అంజయ్య, రాజిరెడ్డి, నరేష్, రామయ్య, ముస్కు రాయమల్లు, చిన్నమల్లయ్య, రాజేందర్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఆర్డీఓ పనితీరు బాగుంది

-జిల్లా కలెక్టర్ శరత్



ఆర్డీఓకు కేక్ తినిపిస్తున్న కలెక్టర్

జగిత్యాల, డిసెంబర్ 31 (మనం న్యూస్): నిరంతరంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీఓ నరేందర్ పని తీరు బాగుందని జగిత్యాల జిల్లా కలె క్టర్ డా।। ఎ. శరత్ అన్నారు. ఆదివారం ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహిం చిన ఆర్డీఓ నరేంధర్ జన్మదిన వేడుకలలో ఆయన పాల్గొని, ఆర్డీఓతో కేక్ కట్ చే యించారు.ఈకార్యక్రమంలో జేసీ రాజేశం, సబ్ కలెక్టర్ ఫారూఖీ, డీఆర్వో శ్యాంప్రకాశ్, తదితరులు ఉన్నారు.

కొలనూర్‌లో ‘ నిత్య జనగణమన’

- కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభం

కోనరావుపేట, డిసెంబర్ 31 (మనం న్యూస్): నూతన సంవత్సం పురస్కరించుకోని కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో సోమవారం ‘ నిత్య జనగణమన’ను జిల్లా కలెక్టర కృష్ణభాస్కర్ చేతుల మీదుగా ప్రారంభిస్తారనీ డీపీఆర్వో దరశరథం తెలిపారు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యంలో యువజన సంఘాలు, మహిళ సంఘాలు, ప్రజలను చైతన్య వంతులు చేసి, జమ్మికుంటలో నిత్యం జనగణమన నిర్వహిస్తున్నట్లు, దానినే స్ఫూర్తిగా తీసుకోని గ్రామంలో నిర్వహించేందుకు సన్నహాలు చేశారు. ప్రతి ఉదయం 8 గంటల ప్రాంతంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సైరన్ ప్రారంభించినప్పుడు ఎవరు స్థితిలో ఉన్న జనగణ వందనం చేయాల్సి ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కొలనూరు రికార్డును సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు.

బాధిత కుటుంబానికి సంజయ్ పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 31 (మనం న్యూస్): జగిత్యాల మండలం చల్‌గల్ లో ఇటీవల దొంగల దోపిడికి గురైన బాదితులను ఆదివారం జగిత్యాల నియోజకవర్గ తెరాస ఇంచార్జి డా।। సంజయ్ కుమార్ పరామర్శించారు.కేసు త్వరిత గతిన ట్రేస్ చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈయన వెంట గ్రామ శాఖ తెరాస అధ్యక్షుడు ఎల్లా రాజన్న, చెట్లపల్లి మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఫయాజ్ ఉద్దీన్, గాజర్ల గంగారాం, జాంగా గంగారాం, పళ్ళ అశోక్, బందెల రాజరెడ్డి, చెట్‌పల్లి గంగరాజం తదితరులు ఉన్నారు.

నూతన క్యాలెంబర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంజయ్‌కుమార్

జగిత్యాల, డిసెంబర్ 31 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోషియేషన్ నూతనంగా అచ్చువేయించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెరాస జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డా।। సంజయ్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో జిల్లా అద్యక్షులు గాలిపెల్లి నర్సయ్య, కార్యదర్శి గర్రిపెల్లి సంపత్ కుమార్, కోశాధికారి పాల్తేపు శంకర్, గర్రిపెల్లి రామన్న, విఠల్, రమేష్, పురుషోత్తం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాకాసి,భూక్యా, గోల్యతండాలలో నాటుసారా

- దాడులకు పాల్పడ్డ ఎక్సైజ్‌శాఖ పోలీసుల

వీర్నపల్లి, మనం న్యూస్:వీర్నపల్లి మండలం రాకాసితండ, భూక్యాతండా, గోల్యానాయక్ తండాలలో నాటుసారా తయారీ, అమ్మకాలపై ఎల్లారెడ్డిపేట ఎక్సైజ శాఖ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాడులు చేపట్టారు. 10 లీటర్ల నాటుసారా, 250 లీటర్ల బెల్లం, పానకం స్వాధీనం చేసుకున్నారు. నాటాసారా తయారీ, అమ్మకందారులను అరెస్టు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

పావని ఆసుపత్రిలో ఉచిత కంటి శస్త్ర చికిత్స



శస్త్ర చికిత్స చేయించుకున్న వారితో డా॥ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 31 (మనం న్యూస్): పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, మేడిపల్లి తదితర మండలాలకు చెందిన 28 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెరాస జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి డా॥ సంజయ్ కుమార్ పేర్కొన్నారు.అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశంలోనే అత్యధికంగా అంధత్వ జబ్బులతో బాధపడుతున్నారన్నారు.నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, ఏపీఎల్ చారి, టీవీ సూర్యం, లక్ష్మీనారాయణ,రాజేశం, రాంచంద్రం, పావని ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



అంగన్‌వాడీలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గోదావరిఖని,డిసెంబర్31,మనంన్యూస్ : గోదావరిఖని హనుమాన్‌నగర్ లోని విద్యనగర్-2 అంగన్‌వాడి కేంద్రంలో పిల్లల మధ్య టీచర్ వకుళ కాలనీ వాసులతో కలసి ఆదివారం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా టీచర్ వకుళ మాట్లాడుతూ... ఇలా పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని దీనికి కాలనీ వాసులు సైతం తమ సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని కోరారు. అనంతరం పిల్లలకు కేక్ కట్ చేసి పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఆయా శారద, నూనేటి భాగలక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి స్కూల్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు




న్యూ ఇయర్ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులు

రాయికల్, డిసెంబర్ 31 (మనం న్యూస్): రాయికల్ మండల కేంద్రం లోని విశ్వశాంతి హైస్కూల్ లో ఆదివారం న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో ఇష్టపడి చదివి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని తద్వారా పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. కేక్ కట్ చేసి విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నాయకులకు ఇదిగో సాక్ష్యం

- అధికార బలం మీది....ప్రజల బలం మాది
- ఇక మీ అసత్యపు మాటలు చెల్లవు....?
-కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ శివకుమార్

ముత్తారం,డిసెంబర్31,మనంన్యూస్ : టీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణాలకు ఇదిగో సాక్ష్యం అని...జెడ్పీటీసీ చొప్పరి సదానందం ఇసుక ట్రాక్టర్ యాజమానులకు డబ్బులు ఇవ్వలేదు అని చెప్పడానికి నిదర్శనం ఓడేడ్ గ్రామానికి చెందిన కటుకూరి రాజిరెడ్డినే అని శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముత్తారం టీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ పల్లె రాము చేసిన ఆరోపణాలకు రుజువులు ఇదిగో అని ముత్తారం కాంగ్రెస్ మండలం యూత్ ప్రెసిడెంట్ బియ్యని శివకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. జెడ్పీటీసీపై కావాలనే అనవసరమైన రాజకీయం చేస్తున్నారని ఇప్పటికైనా టీఆర్ఎస్ నాయకులు జెడ్పీటీసీ చొప్పరి సదానందంపై విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ప్రజా సమస్యల మీద స్పందించని నాయకులు రోజు అదిగో...ఇదిగో అంటు ఆకాశం వైపు చూపించి ఆరోపణాలు చేయడం సరైన పద్దతి కాదని ఆరోపించారు. రాజిరెడ్డికి జెడ్పీటీసీ డబ్బులు ఇవ్వకపోతే ఎందుకు రాజిరెడ్డి జెడ్పీటీసీని అడగలేదని.... దినిని రాజకీయం చేయడం వెనుక అధికార పార్టీ నాయకులకు ఏమి హస్తం ఉందని ప్రశ్నించారు. మండల కేంద్రంలో జరుగుతున్న విషయలను గ్రామ ప్రజలు చూస్తున్నారని త్వరలోనే ఎదో ఒక్క రోజు గుణపాఠం చేప్పే రోజు వస్తుందని ఇప్పటికైనా జెడ్పీటీసీపై అనవసరమైన ఆరోపణాలు చేయడం మానుకోవాలని తప్పుడు మాటాలతో ఎవరిని మోసం చేయలేరని ఒక ప్రకటలో ఆదివారం బియ్యని శివకుమార్ డిమాండ్ చేసారు.



డబ్బులు తీసుకున్నట్లు సంతకం పెట్టిన దృశ్యం

సామాజిక సేవనే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం లక్ష్యం



కేక్ కట్ చేస్తున్న దృశ్యం



పోస్టర్ అవిష్కరించిన దృశ్యం

గోదావరిఖని,డిసెంబర్31,మనంన్యూస్ : సామాజిక సేవనే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం లక్ష్యమని పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం అధ్యక్షులు పెద్దంపెట శంకర్ (మేర్గు) అన్నారు. ఆదివారం గోదావరిఖని సాయిలీలా ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దంపెట శంకర్ హాజరై మాట్లాడుతూ... పాత సంవత్సరానికి వీడ్కోలు చేప్పుతు...నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గత సంవత్సరంలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చెసుకుంటు పాత సంవత్సరానికి స్వస్తి పలుకుతు కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలసి ఉండాలని పేర్కొన్నారు. ఒకప్పుడు రామగుండం నియోజకవర్గంలో ఎంతో మందికి ఉపాధి కలిగి ఉండేదని కాని నేడు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుండి ప్రజలు ఇతర ప్రదేశాలకు వెళ్లి జీవనం సాగించే పరిస్థితి నెలకోందని తెలిపారు. ఎన్నో పరిశ్రమలు ఉన్న రామగుండం నియోజకవర్గంలో యువతకు ఉపాధి లేకుండా పోయిందని అన్నారు. అంబేద్కర్ చేప్పినట్లు ప్రతి ఒక్కరి ఆయుదం ఓటు హక్కు అని దానిని ప్రతి ఒక్కరు సాద్వీనియోగం చెసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో అవకాశం వస్తే ప్రజలకు మరింత సేవలు అందిస్తానని తెలిపారు. కేసీఆర్ ఏర్పాటు చేసిన 31 జిల్లాలు ఏర్పడిన రోజే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరంను ప్రారంబించామని, పెద్దపల్లిలో 31 మందితో రక్తదానం చేసి ప్రారంభించామని తెలిపారు. అలాగే రామగుండం నియోజకవర్గంలోని మహిళలందరికి జనవరి ఒకటవ తేది నుండి 15వ తేది వరకు ముగ్గుల సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల సంబరాలలో పాల్గోన్న ప్రతి మహిళలకు బహుమతులు ప్రదానం ఉంటుందని తెలిపారు. అనంతరం రామగుండం నియోజకవర్గంలోని ప్రజలకు, అధికారులందరికి నూతన సంవత్సర శుభకంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం ప్రధాన కార్యదర్శి మేకల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్వచ్ఛంధ సంఘల సలహాదారులు దయానంద్ గాంధీ, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సురబీ శ్రీధర్, మేర్గు మల్లయ్య, స్వామిగౌడ్, మండల రమేష్, దుర్గం నర్సయ్య, తాటికొండ శంకర్, లక్ష్మణ్‌గౌడ్, సత్యనారయణ,జిమ్మిడి మల్లేష్,రాజమోగిళి గౌడ్, రాజేశ్వర్‌రావు, అబ్బుకరం, ఖాయిజ్, రాజేష్, కోటేశ్ గౌడ్, బత్తుల రాజయ్య, శ్రీకాంత్, ప్రకాష్, ప్రశాంత్, హరిష్, సాయికృష్ణ, బాస్కర్, వివేక్, డాక్టర్ ముసాఫ, మల్లయ్య, వెంకటేశం, మరేష్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తాం

- ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు మరం శివ శంకర్

జగిత్యాల, డిసెంబర్ 31 (మనం న్యూస్): రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి హక్కుల సాధనకు రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.మూడోసారి ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు శివ శంకర్, రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి, రాష్ట్ర క్రీడల, సాంస్కృతిక కార్యదర్శి ప్రభాకర్లు మల్యాల తహసీల్దార్ శ్రీహరి రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా కేంద్రానికి రాగా ఆదివారం జిల్లా తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల సంఘం ఘనంగా సన్మానించింది. అనంతరం జగిత్యాల ఆర్డీఓ ఘంటా నరేందర్‌ను ఆయన పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంఘం గౌరవ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివ శంకర్ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ భూరికార్డుల ప్రక్షాళనలో జగిత్యాల జిల్లాకు రాష్ట్రంలో తొలి స్థానం రావడానికి కారకులైన కలెక్టర్ శరత్‌ను, జాయింట్ కలెక్టర్ రాజేశంను, సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీని, ప్రత్యేకంగా కీలక శిక్షణ ఇచ్చిన రెవెన్యూ డివిజనల్ అధికారి ఘంటా నరేందర్‌ను తహసీల్దార్ల నుండి వీఆర్ఓ, వీఆర్ఏ వరకున్న రెవెన్యూ ఉద్యోగులను అభినందించారు. రాత్రింబవల్లు కష్టపడి పనిచేసిన జిల్లా అధికారులను, రెవెన్యూ ఉద్యోగులను 2018 జనవరి మాసం రెండవ వారంలో సంఘం ఆధ్వర్యంలో అభినందన సమావేశం ఏర్పాటు చేసి సన్మానిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గంతో పాటుగా, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



విజయ యాత్రకు తరలివెళ్లిన నాయకులు


యాత్రకు తరలివెళ్తున్న దృశ్యం

గోదావరిఖని,డిసెంబర్31,మనంన్యూస్ : విజయ యాత్రకు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుండి నాయకులు తరళివేళ్లారు. రామగుండం కార్పోరేషన్ కార్యలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్బంగా పలువురు బాద్యులు మాట్లాడుతూ... 200ల సంవత్సరాల క్రీతం 1818వ సంవత్సరంలో విశ్వ బ్రహ్మణ అరచకాలను అణచివేతకు వ్యతిరేఖంగా మహర్ రెజిమెంట్ చేసిన పోరాటంతో విజయం సాధించినందుకు మహరాష్ట్రలోని కోరేగావ్ స్మారక స్థూపం వద్ద జరిగే విజయ యాత్రలో పాల్గొనేందుకు జనవరి 1వ తేదిన జరిగే కార్యక్రమంలో సింగరేని కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోత్తగుండెం, మణుగురు, ఇల్లందు, రామగుండం, బెల్లంపల్లి రీజీయన్‌ల నుండి దాదాపు 100 మంది ఉద్యోగులు పాల్గోంటున్నారు. ఈ విజయ యాత్రలో గోదావరిఖని రామగుండం రీజీయన్ నుండి పులి మోహన్, గంగారపు లింగమూర్తి, మాదాసు రాంమూర్తి, క్రిష్ణ, గోషిక మల్లేష్, ఆరెపల్లి రాంచందర్, బడికల సంపత్‌కుమార్, తోటపల్లి భూమయ్య, తదితరులు పాల్గోన్నారు.

2017కు వీడ్కోలు పలుకుతూ 2018 కు విద్యా సంస్థలు స్వాగతం

- పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి


విన్నుతనంగా అక్షరాల రూపంలో ఉన్న విద్యార్థులు

గోదావరిఖని,డిసెంబర్31,మనంన్యూస్ : 2017 సంవత్సరానికి విడ్కోలు పలుకుతు...2018 సంవత్సరానికి గోదావరిఖని క్రిష్ణవేణి విద్య సంస్థల విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం నూతనంగా స్వాగతం పలికారు. అక్షరాల రూపంలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం జరిగిన మంచి చెడు జ్ఞాపకాలకు విడ్కోలు చేప్పి నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్బంగా ప్రతి ఒక్కరు నూతన ఉత్తేజంతో 2018లో మందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరు ఈ నూతన సంవత్సరం సంతోషంగా జరుపుకోవాలని, అనుకున్న విధంగా విజయాలు సాధించాలని ఆకంక్షించారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్దంగా చదువుకోని నూతన సంవత్సరంలో విజయం సాధించాలని, పోషకులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ రామకృష్ణ, రాజిరెడ్డి, సత్యనారయణ, ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ సతాం, స్పోర్ట్స్ కన్వీనర్ బోయిని తిరుపతి, పీఈటీలు వెంకట్, మల్లిక్, శేఖర్, నాగరాజు, వసంత, మధు, సాగర్‌తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

ఘనంగా సిఐ మహేందర్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గోదావరిఖని, డిసెంబర్ 31, మనంన్యూస్ : గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐగా పని చేసి సిఐగా పదోన్నతి పోందిన ఎ.కె మహేందర్ జన్మదిన వేడుకలను ఆదివారం హనుమన్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి సిఐకి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, గాదె నరేష్, లంక నరేష్, నూకల అభిషేక్, పోరండ్ల అరుణ్, కిరణ్, పోనగంటి శశికంత్, కందుగుల ఆకాష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఆర్టీసి ఛైర్మన్ సోమారపు


బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఆర్టీసి ఛైర్మన్

గోదావరిఖని, డిసెంబర్31, మనంన్యూస్ : గోదావరిఖని ఎల్కలపల్లి గ్రామంలో నివసించే వెంకటేశ్వర్లు ఈ మద్యనే ఆనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారయణ పరమర్శించారు. ఆనంతరం క్యాన్సర్ వ్యాదితో బాధపడు తున్న కంక మధుకు 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. అంతే కాకుండా ఇటివలే గాయపడిన గీత కార్మికుడు వడ్లకొండ గౌరయ్యను పరమర్శించారు. అంతే కాకుండా ఆనారోగ్యంతో భాదపడుతున్న కోల్ల రోహిణిని పరమర్శించారు. ఆర్టీసి చైర్మన్ వెంట తెరాస పాలకుర్తి మండల అధ్యక్షులు రాజ్‌కుమార్, ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, సింహాచలం రత్నకర్, కందుల సతీష్, ఎంపీటీసీ ఎల్లంకి దేవమణి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు కనుకయ్య తదితరులు పాల్గోన్నారు.

ఔదార్యం చాటిన శ్రీరామ విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు


విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

రాంమందిర్‌ఏరియా,డిసెంబర్31,మనంన్యూస్ : గోదావరిఖని తిలక్‌నగర్‌లోని శ్రీదర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక వృద్దులకు, నిరుపేద ప్రజలకు ఐదు రూపాయలకే బోజనం అందిస్తున్న సందర్బంగా ఆదివారం అడ్డగుంటపల్లికి చెందిన శ్రీరామ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదర్మశాస్త్ర నిర్వహాకులకు 10వేల రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్బంగా పలువురు బాద్యులు మాటాడుతూ.. ఎంతో మంది ప్రజలకు 5 రూపాయలకే బోజం అందిస్తు, వృద్దులకు ఆశ్రమం కల్పిస్తునందుకు వారు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు మందు మరిన్ని చేస్తామని తెలిపారు. మావంతు సహాయంగా ఇలా వారికి ఉపయోగపడటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య దేవర జ్యోతి, గుర్రాల మహేందర్, ముప్పు రమేష్, పడాల ఉదయ్, కోత్తురు విష్ణు, వేముల సరస్వతి, జక్కం శారద తదితరులు పాల్గోన్నారు. .

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే రసమయి పరామర్శ



మానకొండూర్ (మనం న్యూస్): మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ పరామ ర్శించారు. లింగాపూర్ గ్రామానికి చెందిన దాసరి గంగా, గట్టుదుద్దెన ఎల్లి పరిధిలోని శంషాబాద్‌కు చెందిన గడ్డి ఎలయ్య అలాగే జగ్గయ్యపల్లికి చెందిన దుద్దెడ పుల్లమ్మ, మల్లం బొందయ్యలు పలు కారణాలతో మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే ఆయా గ్రామాలలో స్వ యంగా పర్యటించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శంచి తన ప్ర గాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ స భ్యుడు జీవీ రామకృష్ణారావ్, వైస్ ఎంపీపీ దేవ సతీష్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు పోల్సాని ఉమామహేశ్వర్‌రావ్, పాకాలవేణుగోపాల్‌రెడ్డి, అడప శ్రీనివాస్, పాకాల మల్లారెడ్డి, వెంకటరమణారెడ్డి, మాదాసు సంతోష్, హరిక్రిష్ణ తదితరులున్నారు.

నీకు రుణపడి ఉంట సారూ...

జగ్గయ్యపల్లి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రసమయిని చూడగానే లావణ్య అనే మహిళ సారూ నీకు జీవితాంతం రుణపడి ఉంటానంటూ రెండు చేతులు జోడించి నమస్కరించింది. నా పెళ్లికి కాళ్యాణలక్ష్మీ పథకం కింద రూ. 51 వేలు ఇచ్చినవ్, ఇప్పుడు నాకు పండంటి కొడుకు పుట్టిండు సూడుంఢ్రి సారూ అంటూ ఆమె రెండు నెలల బాబును ఎమ్మెల్యే చేతుల్లో పెట్టింది. దీంతో రసమయి ఆ బాబును కొద్ది సేపు ఎత్తుకొని ముద్దాడుతూ ఆనందం వ్యక్తం చేశారు.

దినఫలం (డిసెంబరు 31)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

సాంకేతిక, టెక్నాలజీ రంగాల వాళ్లకు అన్ని విధాలా అనుకూలం. సన్నిహితులతో వినోద కాలక్షేపాల్లో మునిగి తేలుతారు. అదనపు ఆదాయం కోసం ప్రయత్నిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యవసాయం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, హార్టికల్చర్, ఆర్థిక రంగాలవారికి అన్ని విధాలా అనుకూలంగా ఉంది. ఖర్చులకు కళ్లెం వేయాలి. ఉద్యోగ పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

టూరిజం, ట్రావెల్, క్రీడలు, టెక్నాలజీ రంగాల వాళ్లకు అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగంలో పరిస్థితులు బాగానే ఉంటాయి. ప్రేమ వ్యవహారాలు పెళ్లికి దారితీస్తాయి. సొంత పనులు పూర్తి చేయడంలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

మెరైన్,హోటల్,విమానయానం,నౌకా,వైద్య,ఆరోగ్య రంగాలవారికి బాగుంటుంది.ఉద్యోగాల్లో ఉన్నవారికి స్థాన చలన సూచనలున్నాయి. ఆరోగ్యం పరవాలేదు.ఆదాయం బాగానే ఉంటుంది.సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

రియల్ ఎస్టేట్, వైద్యం, జర్నలిజం, ప్రభుత్వ సేవలు వంటి రంగాలకు అనుకూలంగా ఉంటుంది. ఆదాయం బాగానే ఉంటుంది. ఖర్చులు అదుపు తప్పుతాయి. ఉద్యోగంలో మీకు గుర్తింపు లభిస్తుంది. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టులు, పోలీస్, జర్నలిజం, స్వయం ఉపాధి, అనాథాశ్రమాలు వంటి రంగాలకు బాగుంటుంది. అనుకోకుండా ఆదాయం కలిసి వచ్చే అవకాశం ఉంది. కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. పని ఒత్తిడి పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

హోటల్, కోర్టులు, పౌరోహిత్యం, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. ఎక్కువ సమయం ఆఫీసులోనే గడపాల్సి వస్తుంది. ప్రమోషన్‌కి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రేమలో పడే అవకాశం ఉంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

వైద్యం, పరిశోధనలు, ప్రభుత్వం, సొంత వ్యాపారాలు, మెరైన్, టెక్నికల్, ఎలక్ట్రికల్ వంటి రంగాలవారికి బాగుంటుంది. ఏలిన్నాటి శని కారణంగా పనులు ఆలస్యం అవుతుంటాయి. శనికి దీపం వెలిగిస్తే ఉపశమనం లభించవచ్చు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

క్రీడలు, హాస్పిటల్, కార్పొరేట్, పౌరోహిత్యం, బ్యాంకులు, ఆర్థిక రంగాల వారికి అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగులు ఆర్థికంగా పుంజుకుంటారు. డబ్బులు ఇవ్వాల్సిన వాళ్లు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం చూసుకోండి.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం,ధనిష్ట 1,2)

మెరైన్, చేపల పెంపకం, వ్యవసాయం, ట్రావెల్ అండ్ టూరిజం వంటి రంగాలకు బాగుంటుంది. బదిలీలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. చదువుల్లో పిల్లలు ముందడుగు వేస్తారు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

వైమానికం, పరిశోధనలు, చరిత్ర, తవ్వకాలు, జర్నలిజం, ప్రయాణ రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. ఆదాయానికి లోటుండదు. జీవిత భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సంతానం నుంచి శుభవార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పౌరోహిత్యం, దేవాలయాలు, ఆధ్యాత్మికత, మెరైన్, నౌక, వైద్య రంగాలవారికి బాగుంటుంది. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఆరోగ్యం జాగ్రత్త. వాహనాలతో ప్రమాదం ఉంది. దూర ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

గ్రామ సమస్యలపై శాస్త్రీయ అధ్యయనం

– సమస్యల మూలం కనుగొనేందుకే

– జేపీసీ చైర్మన్ అవునూరి సమ్మయ్య



గ్రామ సమస్యలపై అధ్యయనం చేస్తున్న జేఏసీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

హుజూరాబాద్, మనంన్యూస్ ఃతెలంగాణ ప్రాంతంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి వాటి సమస్యల పరిష్కారం కోసమే జెఎసి వినూత్నంగా రాష్ట్రంలో మొదటి సారి గ్రామాల అధ్యయనాన్ని ప్రారంభించిందని జెఎసి చైర్మన్ అవునూరి సమ్మయ్య అన్నారు. ఆదివారం హుజూరాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో గ్రామీణ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అధ్యయన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలు తగ్గలేదని, సమస్యలు ఇంకా పరిష్కారం కాకుండా సమస్యలుగానే ఉన్నాయని అన్నారు. రైతుల, రైతు కూలీల సమస్యలను అధ్యయనం ద్వారా తెలుసుకుంటామని అన్నారు. గ్రామాలలో రైతులు ఆత్మహత్యలకు ఎందుకు పాల్పడుతున్నారో తెలుసుకోవడమే ఈ అధ్యయనం ముఖ్య లక్ష్యమని అన్నారు. ఇంతేకాకుండా గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలేమిటి వాటి పరిష్కారానికి చేయాల్సిన, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలేమిటనే విషయంపై అధ్యయనం చేస్తామని తెలిపారు. మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం చేస్తున్నారా వారి సమస్యలేమిటి భూప్రక్షాళన జరిగినందు వలన రికార్డుల్లో ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా తెలుసుకుంటామని అన్నారు. ఈ అధ్యయన సమయంలో జెఎసి దృష్టికి వచ్చిన సమస్యలను ఒక నివేదిక రూపంలో తయారు చేసి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కెర రాజు, జెఎసి జిల్లా నాయకులు వెంకటేశ్, హన్మంత్‌గౌడ్, వేల్పుల రత్నం, తిరునగరి వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

హుజూరాబాద్, మనంన్యూస్ ఃపట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని నూతన సంవత్సర వేడుకలను చిన్న పెద్దా తేడా లేకుండా కేరింతల మధ్య 2018 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణంలోని నగర పంచాయితీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, మార్కెట్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, టిఆర్‌ఎస్ నాయకులతో పాటు పట్టణంలోని పలువురు యువకులు, చిన్నారులు కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టుకున్నారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బేకరీలు, స్వీట్ హౌజ్‌లు పట్టణ ప్రజలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో కిట కిటలాడాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇంచార్జీ ఎసిపి కృపాకర్ నేతృత్వంలో రూరల్ సిఐ రవికుమార్, ఎస్ఐ లింగారెడ్డి, వెంకట్‌రెడ్డిల అధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న నగర పంచాయితీ ఛైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్

రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయి

సీపీఎం జిల్లా ఇంఛార్జ్ నాగయ్య

జమ్మికుంట –మనంన్యూస్ (డిసెంబర్ 31)ః ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని సిపిఎం జిల్లా ఇంచార్జ్ ,రాష్ట్ర కార్యవర్గదర్శి సభ్యులు నాగయ్య అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ వినాయకగార్డెన్ లో సిపిఎం జిల్లా 8వ మహా సభల సమావేశాలు రెండోరోజు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధితిగా నాగయ్య విచ్చేసి మాట్లాడారు. దేశంలో వ్యవసాయరంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని ,రైతుల ఆత్మహత్యలు ఎక్కువయ్యాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. పత్తికి మద్దతు ధర 4320 ప్రకటించడం బాధాకరమన్నారు. వ్యవసాయం పై భరోసా కల్పించాల్సిన ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆయన విమర్శించారు. దూశ వ్యాప్తంగా రైతు కూలీలు, కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ లో దళితుల,ముస్లీంల పైన ఆర్ఎస్ఎస్ ,బిజేపి నాయకులు ఆవును చంపకూడదని, గొడ్డు మాంసం తినకూడదని దాడులు చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. జిఎస్‌టి తో సామాన్యులకు ఒరిగిందేమిలేదని ఆయన తెలిపారు. స్విస్ బ్యాంకుల్లో దాచిపెట్టిన డబ్బును దేశ ప్రజలకు పంచుతానని చెప్పి పెద్ద నోట్ల రద్దు చేసిన ప్రధాని మోడీ మాటతప్పారని ఆయన హెద్దేవా చేశారు. నల్ల డబ్బును తెల్ల డబ్బుగా మార్చుకునుటకు సంపర్ణవర్గాలకు మాత్రమే ఉపయోగపడిందని ఆయన తెలిపారు. ఉద్యోగం లేక నిరుద్యోగులకు రోడున పడ్డారని ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా చిన్న చిన్న పరిశ్రమలు మోడీ వచ్చాక మూతపడ్డాయని ఆయన వివరించారు. మోడీ పతనం గుజరాత్ తో మొదలైందన్నారు. తమిళనాడు రాష్ట్రంలో బిజేపి పాగా వేసేందుకు టూజిస్పెక్ట్రం లో కనుమలి రాజా నీతిమంతులైనారని ఆయన ఆరోపించారు. దళితులకు ఇస్తామన్నా 3 ఎకరాల భూమి 18లక్షల భూమికి ఇప్పిటి వరకు 4వేల ఎకరాలు మాత్రమే రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చారన్నారు. డబుల్ బెడ్ రూం ఊసేలేదని ఆయన విమర్శించారు. జనవరి 1నుండి చివరి వరకు సిపిఎం ప్రజల మధ్యలో ఉండి గ్రామాల్లో ఉన్న సమస్యలను అధ్యాయనం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు ఎస్.వీరయ్య, జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకట్‌రెడ్డి, జిల్లా కమిటి సభ్యులు మిల్కూరి వాసుదవేరెడ్డి, మర్రి వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో దొరల పాలన

● ముఖ్యమంత్రి అందరివాడు కాదు.... కొందరి వాడే ? ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

చిగురుమామిడి, డిసెంబర్ 31 (మనం న్యూస్) : రాష్ట్రంలో దొరల పాలన సాగుతుందని సీఎం కేసీఆర్ అందరివాడు కాదని కొందరి వాడుగా వ్యవహరిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం మండలంలోని రేకొండ గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబీకులను పరామర్శించిన చాడ విలేకరులతో మాట్లాడారు. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని దేశవ్యాప్తంగా బీజేపీ పతనం ప్రారంభమైందని చాడ జోస్యం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం హైకోర్టు విభజనతోపాటు రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చడంతో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఏ ఒక్క అంశం అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని చాడ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రజాపోరాటాల ద్వారా ఏర్పడడం జరిగిందని అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో ప్రజాతంత్ర పార్టీలతో కేసీఆర్ పాలన ఎండగట్టేందుకు పోరాటాలు చేస్తామని, అందుకు అన్ని పార్టీలు ఏకం కావాలని చాడ పిలుపునిచ్చారు. అంతేకాకుండా నేరెళ్ల ఘటనలో ఇప్పటికీ అతీ గతీ లేదని ఈ విషయంలో సిద్దిపేట నుండి నేరెళ్ల వరకు పాదయాత్ర అఖిలపక్షాలతో కలిసి పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణలో ప్రజాసమస్యలు పెరిగిపోతున్నాయని మాటలతో మభ్యపెట్టి పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. నయీం కేసులో ఉన్న వారు ఎంతటి హోదాలో ఉన్నా విడిచిపెట్టేది లేదన్న కేసీఆర్ ఆ ఊసే మరిచిపోయారని దయ్యబట్టారు. ముస్లిం మహిళలకు ట్రిపుల్ తలాక్ అనగానే విడాకులు మంజూరి చేయడం కాదు తగిన మనోవర్తి చెల్లించేలా చట్టం తీసుకురావాలని చాడా డిమాండ్ చేశారు. భద్రాచలం జిల్లాలో జరిగిన టేకులపల్లి ఎన్‌కౌంటర్‌లో అమాయకులనే చిత్రహింసలు పెట్టి హింసించి చంపారని ఇది బూటకపు ఎన్‌కౌంటర్‌గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మండల సీపీఐ కార్యదర్శి ఎలగందుల రాజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అందె స్వామి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కొత్తూరి వెంకట్రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దుడ్డెల లక్ష్మీనారాయణ, బద్దిపడగ రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని పటేల్, రేకొండ సర్పంచ్ మామిడి అంజయ్య, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పరకాల కొండయ్య, పరాంకుశం వెంకటేశ్వరస్వామి తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

చండియాగం చివరిరోజు పూర్ణాహుతి



చండీయాగంలో పాల్గొన్న దృశ్యం

వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్‌: సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన అయుత చండీయాగం సందర్బంగా చివరిరోజు ఆదివారం పూర్ణాహుతి కార్యక్రమ నిర్వహించారు. ఈసందర్బంగా రాజన్న ఆలయం తరుపున ఆలయ ఈవో దూస రాజేశ్వర్ పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

నేత్ర దానాలు

కోరుట్ల, మనంన్యూస్ : పట్టణానికి చెందిన కొండూరి శ్యాసుందర్ , రుద్ర మల్లయ్యలు ఆదివారం మృతిచెందగా పట్టణ లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో వారి ఇరువరి నేత్రాలను వైద్యుల ఆధ్వర్యంలో సేకరించారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉషాకిరణ్, ధనుంజయ్, జగన్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



కొండూరి శ్యాసుందర్



రుద్ర మల్లయ్య

గుడిసైకు నిప్పంటుకొని వృద్దుడి మృతి

కోరుట్ల, మనంన్యూస్ : కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన నూతిపెల్లి పోతలింగం (85) ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకుని ఆదివారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే...గత కొన్ని రోజుల నుండి ఆయన అనారోగ్యంకు గుర్రై వెంకటాపూర్ గ్రామం తన కూతురు నివాసంలో ఉంటున్నాడు. శనివారం రోజులాగే నిద్రించే సమయంలో తనకుతురు కరెంటు పోవడంతో దీపం వెలిగించి పడుకున్నాడు. పోతలింగం కండ్లు సరిగ్గా కనపోవడంతో అకస్మాత్తుగా దీపం గుడిసెకు అంటుకుని మంటల చెలరేగి పూర్తిగా కాలిపోగా ఆ మంటల్లోనే వృద్దుడు మృతిచెందాడు.



కాలిపోయిన గుడిసె



మృతిచెందిన వృద్దుడు

పదోన్నతి పొందిన చిట్టిబాబుకు సన్మానం

వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్‌: పట్టణ పోలీసుస్టేష న్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహించి ప్రమోషన్‌పై సీఐగా బదిలీ అవుతు న్న చిట్టిబాబుకు ఆదివారం పట్టణ సీఐ వెంకటస్వామి శాలువాతో సన్మా నించారు.ఎస్‌ఐలు సైదారావు, షఫీ, కానిస్టెబుల్లు మనోహర్, విశాల్‌లు, రాజునాయక్ పాల్గొన్నారు.



శాలువాతో సన్మానిస్తున్న సీఐ వెంకటస్వామి

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



గొడుగు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోరుట్ల, మనంన్యూస్ : పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వైస్ డిస్టిక్ గవర్నర్ రేకుపల్లి విజయ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పట్టణ చిరువ్యాపారం చేసుకోనే వారికి గొడుగులుఅందజేశారు.ఈ కార్యక్రమలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎలిమెల్లి ఉషాకిరణ్, కార్యదర్శి జక్కుల ధణుంజయ్, కోశాధికారి భూంరెడ్డి, క్లబ్ నాయకులు మంచాల జగన్, కోల రఘునందన్, డాక్టర్ దిలిప్‌రావు, అన్నం అనిల్; చాప కిశోక్, నాగభూషనం, పోతని ప్రవీన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఈటెల నితిన్ జన్మదిన వేడుకలు



జన్మదిన కేక్ కట్ చేస్తున్న చైర్మన్లు, నాయకులు

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ : రాష్ట్ర అర్ధిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్ కుమారుడు ఈటెల నితిన్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలంలోని రంగాపూర్ గ్రామంలోని విష్ణు అనాథ శరణాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ చైర్మన్ భూసారపు వెంకటేశ్వర్లు, భీమదేవరపల్లి ఎంపిపి సంగ సంపత్, టిఆర్ఎస్వీ నాయకులు రాము, అనురాగ్, ప్రవీణ్, హబీబ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు దుప్పట్ల వితరణ

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ : కావేరి సీడ్స్ మేనేజర్ కుమార్తె దామెర సుమన్‌రావు, స్వాతిరావు దంపతుల కుమార్తెస్విజ రావు పుట్టిన రోజు సందర్బంగా మండలంలోని రంగాపూర్ గ్రామంలోని విష్ణు అనాథ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పిల్లలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, మార్కెట్ కమిటి ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ చైర్మన్ భూసారపు వెంకటేశ్వర్లు, భీమదేవరపల్లి ఎంపిపి సంగ సంపత్, టిఆర్ఎస్వీ నాయకులు రాము, అనురాగ్, ప్రవీణ్, హబీబ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

'కొత్త కిక్కు'...

' పాత సీసాలో... కొత్త మద్యం....

పెరిగిన మద్యం ధరలతో మందు బాబుల జేబులు చిల్లు

తాగక ముందే ఎక్కిన నిశా...

పాత స్టాక్‌కు కొత్త ధరలతో విక్రయాలు

చోద్యం చూసిన ఎక్సైజ్ అధికారులు



కోనరావుపేటలో మనం న్యూస్:'' మత్తు వదలారా.. నిద్దురా మత్త వదలారా.. ఆ మత్తులోనే పడేతే గమ్మత్తుగా చిత్తవుదురా.. అన్న చందంగా మందు బాబుల పరిస్థితి తయారైంది. న్యూ ఇయర్ వేడుకలను ఎంతో ఉత్సహంగా జరుపుకుందామనీ ఉవ్విళ్లూరే మందు బాబులకు షాకు ఇచ్చింది. డిసెంబర్ 31న పాత యేడాదికి వీడ్కోలు పలుకుతూ , నూతన సంవత్సానికి స్వాగతం పలుకేందుకు చేసుకునే సంబరాల్లో మద్యం ఏరులై పారుతుంది. దీంతో పాత స్టాక్‌కు కొత్త ధరలకే మద్యం విక్రయాలు చేపట్టారు. మద్యం ధరలను రూ.10 నుంచి 50 వరకు పెంచి మందు బాబుల జేబులకు చిల్లులు పోడిచింది. ఈ పెంపుతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు రూ. 35 కోట్ల అదనం భారం పడింది. ' పాత సీసాలో.. కొత్త మద్యం పోసి అమ్మినట్లుగా' పరిస్థితి నెలకొంది..

మద్యం ధరలను ప్రభుత్వం పెంచడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏకంగా మందు బాబుల పై ఏడాదికి ఆదనంగా సుమారు రూ.35 కోట్ల భారం పడింది. ఒక్కసారిగా మద్యం ధరలను పెంచడంతో మద్యం కాంట్రాక్టర్లకు అదనపు ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం చీప్ లిక్కర్ నుంచి హైరెంజ్ బ్రాండ్ల వరు రూ. 10 నుంచి 50 వరకు ధరలను పెంచింది. దీంతో డిసెంబర్ 31కి ముందే మందు బాబులకు ప్రభుత్వం షాక్ ఇచ్చినట్లైంది.

మందుబాబుల పై భారం... వైన్స్ యాజమానులకు అదనపు ఆదాయం...

ప్రభుత్వం మద్యం ధరలను కొత్త సంవత్సరంకు ముందు ఉన్న ధరలను పెంచడంతో మందు బాబుల పై సుమారు ఏడాదికి రూ.35 కోట్ల భారం పడగా, వైన్స్ యాజమానులకు అదనపు ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. జిల్లాలో 13 మండలాలు ఉండగా, అందులో 32 మద్యం దుకాణాలు కొనసాగుతున్నాయి. కాగా ప్రభుత్వం కొత్త మద్యం దుకాణాలకు అనుమతులు ఇచ్చి రెండు నెలల పూర్తి అవుతున్న తరుణంలో మద్యం ధరలను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పెరిగిన ధరలు మందు బాబులకు మింగుడు పడడం లేదు. పెంచిన ధరలు శుక్రవారం నుంచే అమలులోకి తీసుకరావడంతో డిసెంబర్ 31 పై ఆశలు పెట్టుకున్న మందు బాబులను నిరాశ పరిచింది. గత యేడాది మద్యం విక్రయాలు సుమారు 5 కోట్ల వరకు జరుగగా, ఈ యేడాది రెట్టింపు విక్రయాలు జరుగుతాయనీ ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

వైన్స్ యాజమానులకు వరంగా మారిన పాత స్టాక్..

ప్రభుత్వం ఉన్నపలంగా మద్యం ధరలు పెంచడంతో పాత స్టాక్‌కు కొత్త ధరలతో మద్యం విక్రయించడం వైన్స్ యజమానులకు వరంగా మారింది. పాత ధరలకు మద్యం విక్రయాలు చేపట్టాలనీ అబ్కారీ శాఖ అధికారులు చెప్పుతున్నప్పటికీ వ్యాపారులు పట్టించుకోకుండా కొత్త ధరలకే విక్రయించి, మందు బాబులను దోచుకున్నారు. డిసెంబర్ 31 కావడంతో మందు బాబులు మద్యం దుకాణాదారులతో వాగ్వాదానికి పాల్పడడ్డ ఫలితం లేకుండా పోయింది. అబ్కారీ శాఖ వారికి పిర్యాదు చేసిన ' మామూలు'గా తీసుకున్నారు.

లైటింగ్ వెలుగుల్లో జోగిన కరీంనగర్

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి. సిరిసిల్ల, మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో హాపీ న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా సాగాయి. ఆర్థరాత్రి 12 గంటల దాటిన మరు క్షణానికి యువత కేవ్వు కేక అంటూ హాపీ న్యూయర్ నినాధాలతో రోడ్లపైకి దూసుకువచ్చారు. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ అలాయ్ బలాయ్ తీసుకున్నారు. అప్పటి వరకు మందు పార్టీలు, డ్యాన్సులలో హుషారుగా గడిపిన యువతీయువకులు తేడా లేకుండా జోష్‌తో వేలాది మంది రోడ్లపైక వచ్చా నూన సంవ్వత్సరానికి స్వాగతం పలికారు. నగరంలోని హోటల్లు, రిసార్టులు ప్రత్యేక కార్యక్రమాలతో దద్దరిల్లిపోయాయి. ప్రధాన కూడళ్లు, షాపింగ మాల్స్ ప్రత్యేక అలంకరణతో ధగధగామెరిచిపోయాయి.



డిసెంబర్ 31 ఆదివారం కావడంతో యువత ప్రత్యేక ఏర్పాట్లలో లీనమైయ్యారు. న్యూ ఇయర్ వేడుకలలో ఏలాంటి అవాంచనీయ సంఘటలను చోటు చేసుకోకుండా పోలీసులు తగు జాగ్రత్త పడ్డారు. కరీంనగర్, రామగుండం పోలీస్ కమీషనరేట్ల పరిధిలోన కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో కట్టుదిట్టమైన బద్రత ఏర్పాటు చేశారు. ఒక్క ప్రమాదం జరగకుండా పోలీసులు ముందుస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పబ్బులు, బార్లలో వేడుకలను పూర్తిగా నిషేదించారు. మద్యం సరఫరాపై నిషేదం విధించారు. రాత్రి 8 గంటలను తెల్లవారు 3 గంటల వరకు డ్రంక్ ఆండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్థరాత్రి సంబురాలు, యువరతీ యువకుల కేరింత్తే .. సంగీతం హుషారెక్కించే వాతావరణం కొత్త ఎడాదికి స్వాగతం చెబుతూనే.. డిసెంబర్31కి విడ్కోలు పలికారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల, వేములవాడ, కోరుట్ల, మెట్‌పల్లి, సుల్తానాబాద్, జమ్మికుంట, హుజురాబాద్, రామగుండం, మంథని, మంచిర్యాల, మందమర్రి, చెన్నూర్, రామక్రిష్ణాపూర్, బెల్లంపల్లి, లక్షేటిపేట్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ తదితర నగరాలు, పట్టణాలలో ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబరాలు, వినోదాలు, వేడుకలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గల్లీగల్లీకి తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు చేపట్టారు. పోలీసుల ముందస్తు చర్యలు, యువతీయువత కేరింతలతో డిసెంబర్31కి విడ్కోలు చుబుతూనే.. 2018 నూతన సంవత్సరానికి ఘనగా స్వాగతం పలికారు.



ఇక నకిలీ ఎరువులకు

ముకుతాడు?



కోరుట్ల, మనంన్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఉద్దేశ్యంతో, నకిలీ విత్తనాలకు ముక్కుతాడు వేయడానికి రంగం సిద్దం చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని రకాల నిబంధనలు ప్రవేశఫెట్టిన అధికారులు క్షేత్రస్థాయిలో ఉదాసీనంగా వ్యవహరిస్తే సదరు పద్దతులన్ని నిర్వీర్యమై కొట్టుకుపోతున్నాయి. ప్రభుత్వం కొత్త సంవత్సరం మొదటి నెల 1వ తేదీ నుండి రైతులు మోసపోకుండా కేంద్ర ప్రభుత్వం నూతన పద్ధతి ఈపోస్ యంత్రం(ఎలక్ట్రికల్ పాయింట్ ఆఫ్ సెల్)లో నమోదు చేసి రైతులు రసాయన ఎరువులు అమ్మాలని, అధికారులు ఫర్టిలైజర్ షాపులకు నిబంధన జారీ చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ యంత్రంలో రైతుపేరు నమోదు చేసుకొని ఆధార్ నెంబర్ ద్వారా రైతు కొనుగోలు చేస్తే ఆ రైతులు ఎరువులతో గాని విత్తనాలతో గాని నష్టపోకుండా మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం ఈ నిబంధన తీసుకువచ్చింది. జిల్లాలో 315ఫర్టిలైజర్ షాపులు ఉన్నాయి. వీరికి 2దఫాలుగా డీలర్లకు డిస్ట్రిబ్యూటర్లకు గత రెండు నెలల నుండి ముందునుండే శిక్షణ ఇచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో నుండి 315 డీలర్ షిప్‌లకు సంబంధించి ఇది వరకు 230మంది ఇపోస్ యంత్రాలను పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగతావి ఈ రెండు మూడు రోజుల్లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పట్టణ, పల్లె రైతులకు ఇంతకుముందు ఫర్టిలైజర్ షాపుల నుండి పరిచయం నుండి ఉద్దెర కొనుగోల్లు నగదు కొనుగోల్లు దుకాణాల నుండి కొనేసేవారు .దీనికి రైతులకు ఎలాంటి వివరాలు లేకపోవడం ఉండేవి. అలాగే బిల్స్, రశీదులు లేకుండానే కేవలం సదరు రైతు మాట మిదనే సాగుకు కావాల్సిన రసాయన ఎరువులను విత్తనాలను కొనుగోలు చేసి తీసుకెళ్ళేవారు. ఎరువులను తీసుకెళ్ళిన సాగుచేసిన రైతులు పంట దిగుబడి రాకపోగ ఎం చేయలో తెలియక తెచ్చినఅపులు, పెట్టిన పెట్టుబడులు బరువై తీర్చలేని పరిస్థితుల్లో కుటుంబ పోషణ బరువై కుటుంబాన్ని చూడకుండా కట్టుకున్న ఆలిని, కన్న పిల్లలను పట్టించుకోకుండా జీవితంపై విరక్తిచెంది రైతుల ఆత్మహత్యలు ఎన్నో జరిగినాయి అందుకే ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ఈ పోస్‌యంత్రం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని చర్యలు తీసుకుంటుంది. మరి ఈ పద్దతి ఎంత వరకు అమలు జరుగుతందో వేచి చూడాల్సిందే. ఇక రైతులు ఆధార్ తీసుకొని రైతు డిపోలకు వెళ్తే అక్కడ పేరు ఆదార్ నెంబర్ రాసుకొని ఆన్‌లైన్ చేసి వేలిముంద్ర వేసి అనంతరం ఎరువులను తీసుకెళ్ళాలి. గతంలాగా ఎరువుల దుకాణాలు ఎవరికి వేంటే వారికి పేరు లేకుండా అమ్మకాలు జరిగినాయ. ఎలాంటి నమోదు ప్రక్రియ లేకుండానే జీరో దందా జోరుగా సాగింది. కాని ఇప్పుడు యంత్రం ద్వారా అమ్మకుంటే వ్యవసాయశాఖ అధికారులు కింద నకిలి కింద జమకట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపేందుకు సిద్దమవుతుతున్నారు. సాధారణ పరిస్థితుల్లో సాలిన యూరియా, 50వేల టన్నులు, పోటాష్ 11వేలు, సూపర్ 1250, కాంప్లెక్స్ 22వేల టన్నుల ఎరువులను రైతులు అన్నిరకాల పంటలకు వివిధ పండ్ల తోటలకు వినియోగిస్తారు. వ్యవసాయశాఖ నుంచి లైసెన్స్ పొందిన కంపెనీల అధికృత డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఈ ఎరువులను అమ్మవలసి ఉంటుంది. కాని ఇదే తరుణంలో అనుమతి లేని దుకాణ దారులు కూడా ఎరువులను పెద్ద ఎత్తున ఇష్టమొచ్చిన రీతిలో అమ్ముతున్నారు. కంపెనీల ఎరువులు అయితే లాభం తక్కువుగా ఉంటుందని అదే నకిలీ ఎరువు అమ్మితే ఎక్కువ ఉంటుందని అశపడి అమ్ముతున్నారు. అయితే ఎరువులు బస్తాకు ఒక్కంటికి రూ. 10 నుంచి 39 రూపాయల వరకు లాభం ఉంటుంది. నకిలీ ఎరువులు అనుమతి లేని మిశ్రమ ఎరువులను అమ్మినపుడు రూ. 150-250వరకు సదరు షాపు వ్యాపారికి లాభం వస్తుంది. దీంతో కొందరు వ్యాపారులు నకిలి ఎరువులు రైతులకు అంటగట్టి చేతులు దులుపుకుంటున్నారు. అదే సమయంలో తమకు కూడా లాభిస్తుంది కాబట్టి కొందరు వ్యవసాయ అధికారులు ఉదాసీనంగా చూసిచూడనట్లు వ్యవహరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో జిల్లాలో నకిలి ఎరువులును పట్టుకున్నప్పుడు స్థానిక అధికారులపై రాష్టస్థాయి వ్యవసాయ అధికారులే ఒత్తిడి చేసి కేసులను నిరుగార్చిన సంఘటనలు ఉన్నాయి.







దొనె రాజేశ్వర్: వ్యవసాయ సహాయ సంచాలకులుజగిత్యాల జిల్లా

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం జనవరి 1 నుండి అన్నిరకాల రసాయన యంత్రాలను ఆపోస్ యంత్రాలతోనే జరపాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు డి. రాజేశ్వర్ సూచించారు. అధికారులచే విస్త ృత తనిఖీలు చేపడతాం. యంత్రాల సాయం లేకుండా నేరంగా పరిగణించి సదరు వ్యాపారిపై కేసు నమోదుతో పాటు వారి లైసెన్స్ రద్దుచేస్తామని తెలిపారు. రైతులు ఇబ్బందులు అనుకోకుండా ఆధార్ నెంబర్ జతచేసి యంత్ర సాయంతో ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.

రామగుండం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలి

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి స్థానంలో నిలపాలి

రామగుండం అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

తెలంగాణ ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు, మేయర్ కొంకటి



మాట్లాడుతున్న ఆర్టీసి చైర్మన్

గోదావరిఖని, డిసెంబర్ 31, మనం న్యూస్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి స్థానంలో రామగుండం నగరం ఉండేలా ప్రజలు సహకరించాలని ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారయణ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మార్కేండేయకాలనీలోని రాజ్యలక్ష్మి గార్డెన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగమాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హజరైన ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారయణ మాట్లాడుతూ... మున్సిపాల్ చైర్మన్‌గా దాదాపు పదిహేనేళ్ల క్రీతమే తడి చెత్త పోడి చెత్త వేర్వేరుగా సేకరించడానికి ట్రై సైకిల్స్ వ్యవస్థని ప్రవేశపెట్టినట్లు గుర్తు చేసారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రజలు ఎంతగానో సహకరించారని ఇప్పుడు అదే సూర్పితో స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రామగుండంలో పారిశుద్య నిర్వహణ ఘన వ్వర్థ పదార్థాల నిర్వహణకు అధ్యయనం చేసేందుకు విదేశీ బృందాలు వచ్చాయని అన్నారు. గతంలో చేసిన విధంగా ఇప్పుడు కూడా రామగుండం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్ది మొదటి స్థానంలో నిలిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆనంతరం రామగుండం మేయర్ కొంకటి లక్ష్మినారయణ మాట్లాడుతూ..

తమ పాలక వర్గం వచ్చిన తరువాత స్వచ్ఛ రామగుండంకు అత్యంత ప్రాధన్యతను ఇస్తు కోత్త ట్రై సైకిళ్లను కోనుగోలు చేసిఎంతో మంది పారిశుద్య సేవకులకు ఉపాధి కూడా కల్పించామని తెలిపారు. ఉచితంగా ఇంటింటికి తడి చెత్త వేయడానికి పచ్చ డబ్బా, పోడి చెత్త వేయడానికి నఅలం రంగు డబ్బాలను పంపిణి చేసామని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహాకారం తోడైతే రామగుండం నగరం ప్రథమ ర్యాంకు సాధించడం ఖాయమని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించబడుతున్న 4041 పట్టణాల్లో రామగుండం నగరాన్ని ఉన్నత స్థానంలో నిలపాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. స్వచ్ఛ భారత్ పట్ల ప్రజల్లో అవగహాన కల్పించేందుకు బ్రాండ్ అంబాసిటర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం టివి యాంకర్, రామగుండం నగర బ్రాండ్ అంబాసిడర్ కత్తి కార్తిక మట్లాడుతూ... తనకు స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్‌గా అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరం స్వచ్ఛ సర్వేక్షణ్ లో మొదటి స్థానాల్లో ఉండేలా ప్రజలు అందరు సహాకరించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన భారతదేశాన్ని కళ్లారా చూడాలని గాంధీజీ ఆశయాలను గుర్తుగా స్వచ్ఛ భారత్ లోగో ఆయన కళ్లద్దాలు ఉంటాయని అన్నారు. 2019 లోపు గాంధీజీ ఆశయాన్ని నేరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, డిప్యుటి మేయర్ సాగంటి శంకర్, కార్పోరేటర్లు మహంకాళి స్వామి, రావుల రాజేందర్, సోమారపు లావణ్య, ముప్పిడి సత్యప్రసాద్, దాసరి ఉమాదేవి, బక్కి రాజకుమారి, మాధవి, జనగామ నర్సయ్య, తోట అనసూర్య, నాయిని బాగ్యలక్ష్మి శంకర్, బాలసాని స్వప్న తిరుపతి, ఐఎంఏ అధ్యక్షులు అనిల్‌కుమార్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.





మాట్లాడుతున్న మేయర్ కొంకటి,



బ్రాండ్ అంబాసిడర్ కత్తి కార్తిక,

రాజన్న ఆలయంలో

ప్రత్యేక పూజలు



వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు వేకువ జామునే ధర్మగుండంలో స్నానాలచరించి స్వామి వారి దర్శనానికి క్యూలైన్‌లో బారులు తీరారు. ముందుగా స్వామి వారికి ఎంతో ప్రతీకరమైన కోడెమొక్కును భక్తుల చెల్లించుకున్నారు. అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన శ్రీస్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్నపూజలు, వ్రతాలు తదితర మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాధికారులు పర్యవేక్షించారు.



గల్ఫ్ దేశాలలో 'పన్నుపోటు'

అతి ముఖ్యమైన వస్తువులు సేవలపై 5 శాతం పన్ను... ఆందోళనలో కార్మికులు

నేటి నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడి

ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా గల్ఫ్ దేశాల సన్నాహాలు


వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్ః కోటి ఆశలతో ఎన్నో బాధలను దిగమింగుకొని, కుటుంబ సభ్యులకు దూరంగా ఏళ్ల తరబడి గల్ఫ్ దేశాల్లో గడుపుతున్న ప్రవాస భారతీయులకు 2018 నుండి ప్రతి కూల పరిస్థితులు ఎదురుకానున్నాయి. విదేశీయులపై ఎటువంటి పన్ను భారం మోపబోమని హామీ ఇచ్చిన దేశాలు యుఏఈ, సౌదీ అరేబియాలు తమ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేసేందుకు పన్నును విధించేందుకు సిద్ధమయ్యాయి. 2018 జనవరి నుండి అతిముఖ్యమైన వస్తువులు, సేవలపై 5 శాతం వ్యాట్‌ను విధించనున్నాయని ప్రకటించాయి. ముఖ్యంగా దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పెట్రోల్ సంబంధిత ఉత్పత్తులు, ఫోన్లు, నీళ్లు, విద్యుత్, హోటల్ రిజర్వేషన్‌పై ఈ పన్ను భారం అధికమవనుంది. ఉన్నత విద్య కూడా ఖరీదుగా మారిపోనుంది. ఇదిలావుండగా సమీప భవిష్యత్తులోనే మిగతా గల్ఫ్ దేశాలు కూడా పన్ను విధించేందుకు సన్నాహాలు జరుపుతున్నాయి. ఈ విషయాన్ని పరిశీలిస్తున్నాయి. జనవరి 1 నుండి ఈ కొత్త పన్నులు అమల్లోకి రానుండడంతో స్టోర్స్, వివిధ సముదాయాలు తమ సరుకును డిసెంబర్ 31 కల్లా అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. జనాలు కూడా ఎగబడి మరీ వస్తువులన కొనుగోలు చేస్తున్నారు. జనవరి నుండి ధరలు పెరగనున్నాయని, అందుకే కొనుగోలు చేస్తున్నామని సమాధానమిస్తున్నారు. యూఏఈలో జీవన వ్యయం (లివింగ్‌కాస్ట్) 2.5 శాతం పెరగనుందని పేర్కొంది. ఇదిలావుండగా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని భావిస్తున్న సౌదీఅరేబియా 2013 నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు పన్నులు రూపంలో రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. పన్నులు మరింత పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. పన్నులు తక్కువగా ఉంటాయని భావిస్తున్న పలువురు ఆయా దేశాల్లో అనేక కంపెనీలను స్థాపించి నిర్వహిస్తున్నారు. దీంతో ఆయా కంపెనీల యజమానులకు ఖర్చులు పెరగనున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇదిలావుండగా యూఏఈ, సౌదీ అరేబియా పెద్ద సంఖ్యలో తెలుగు రాష్ట్రాల నుండి వెళ్లిన కార్మికులు ఉంటారు. 5 శాతం విధించనున్న వ్యాట్ కార్మికులకు ప్రతికూలంగా మారనుంది. తక్కువ జీతాలకు పనిచేసేవారు అనేక మంది ఉన్నారు. వ్యాట్ వల్ల కార్మికులు మరింత భారాన్ని మోయనున్నారని, సంపాదనలో కొంతమేర అదనంగా ఖర్చయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.





దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?

1. కిందివాటిలో ట్రిపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
   1) దక్కన్ పీఠభూమి
   2) ఉత్తర మైదానాలు
   3) పశ్చిమ కనుమలు
   4) తూర్పు కనుమలు
2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
   1) మహారాష్ట్ర 2) గుజరాత్
   3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం
3. కిందివాటిలో సరికాని జత ఏది?
   1) అజంతా గుహలు - మహారాష్ట్ర
   2) బాబుబుడాన్ కొండలు - అసోం
   3) పళని కొండలు - తమిళనాడు
   4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక
4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
   1) అనైముడి 2) ఉదకమండలం
   3) దొడబెట్ట 4) కల్సూభాయ్
5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
   1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
   2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
   3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
   4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి
6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) కేరళ 2) కర్ణాటక
   3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్
7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
   1) మహారాష్ట్ర 2) తెలంగాణ
   3) గోవా 4) కర్ణాటక
8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
   1) వింధ్య పర్వతాలు
   2) సాత్పూర పర్వతాలు
   3) సహ్యాద్రి పర్వతాలు
   4) ఆరావళి పర్వతాలు
9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
   1) గురుశికార్ 2) అనైముడి
   3) సారమతి 4) దూప్‌గఢ్
10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) తమిళనాడు 4)మహారాష్ట్ర
11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
    1) ఆరావళీ పర్వతాలు - గురుశికార్
    2) అన్నామలై కొండలు - అనైముడి
    3) సాత్పూర శ్రేణులు - దూప్‌గఢ్
    4) రాజమహల్ కొండలు - సారమతి
12. సాత్పూర శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
    1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
    3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్
13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
    1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
    3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్
14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
    1) పళని కొండలు
    2) నీలగిరి కొండలు
    3) అన్నామలై కొండలు
    4) ఇలైమలై కొండలు
15. వింధ్య పర్వతాలు, సాత్పూర పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) తపతి 2) నర్మద
    3) సోన్ 4) చంబల్
16. సాత్పూర, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) తపతి 2) నర్మద
    3) సబర్మతి 4) గోదావరి
17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
    1) సాత్పూర పర్వతాలు
    2) వింధ్య పర్వతాలు
    3) సహ్యాద్రి పర్వతాలు
    4) ఆరావళి పర్వతాలు
18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక
19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
    1) ఆరావళి పర్వతాలు
    2) పశ్చిమ కనుమలు
    3) వింధ్య, సాత్పూర పర్వతాలు
    4) సహ్యాద్రి పర్వతాలు
20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
    1) మౌంట్ అబూ 2) ఊటీ
    3) కొడైకెనాల్ 4) పచ్‌మరి
21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
    1) మహాదేవ్ కొండలు
    2) కైమోర్ శ్రేణులు
    3) రాజమహల్ కొండలు
    4) పళని కొండలు
22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
    1) కార్డమమ్ 2) షవరాయ్
    3) పళని 4) నీలగిరి
23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
    1) రాజస్థాన్ 2) తమిళనాడు
    3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్
24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
    1) పశ్చిమ కనుమలు
    2) నీలగిరి పర్వతాలు
    3) తూర్పు కనుమలు
    4) సాత్పూర పర్వతాలు
25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
    1) కేరళ 2) కర్ణాటక
    3) తమిళనాడు 4) గుజరాత్
26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
    1) పూర్వ కేంబ్రియన్



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

    2) పేలియోజోయిక్
    3) మీసోజోయిక్ 4) టెర్షియరీ
27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
    1) పెన్నా 2) కావేరి
    3) మహానది 4) గంగానది
28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

    1) i-b, ii-c, iii-d, iv-a
    2) i-c, ii-b, iii-d, iv-a
    3) i-c, ii-a, iii-b, iv-d
    4) i-c, ii-a, iii-d, iv-b
29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
    1) పశ్చిమ కనుమలు
    2) తూర్పు కనుమలు
    3) ఆరావళీ పర్వతాలు
    4) వింధ్య, సాత్పూర పర్వతాలు
30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
    1) వింధ్య పర్వతాలు
    2) సాత్పూర శ్రేణులు
    3) పశ్చిమ కనుమలు
    4) తూర్పు కనుమలు
31. కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) కేరళ
    3) కర్ణాటక 4) తమిళనాడు
32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
    1) బూబు బుడాన్ కొండలు
    2) ఇలైమలై పర్వతాలు
    3) పంచమలై కొండలు
    4) కైమూర్ పర్వత శ్రేణి
33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
    1) హిమాలయాలు
    2) ఆరావళి పర్వతాలు
    3) పశ్చిమ కనుమలు
    4) వింధ్య పర్వతాలు
34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
    1) హిమాలయాలు
    2) సహ్యాద్రి పర్వతాలు
    3) తూర్పు కనుమలు
    4) సాత్పూర పర్వతాలు
35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
    1) కావేరి నది 2) శివ సముద్రం
    3) జోగ్ నది 4) శరావతి
36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
    1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
    3) ఖొండాలైట్, షిస్ట్
    4) ఖొండాలైట్, చార్నోకైట్
37. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) మెరీనా బీచ్ - తమిళనాడు
    2) కోవలం బీచ్ - కేరళ
    3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
    4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్
38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
    1) జువ్వాది కొండలు
    2) మైకాల్ పర్వతాలు
    3) గొండుమలై కొండలు
    4) పంచమలై కొండలు
39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
    1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
    3) మలబార్ తీరం 4) చోళ తీరం
40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
    1) కోరమండల్ 2) కొంకణ్
    3) మలబార్ 4) వంగ
41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
    1) ఉత్కళ మైదానం
    2) గుజరాత్ మైదానం
    3) కొంకణ్ మైదానం
    4) కేరళ మైదానం
42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
    1) మలబార్ మైదానం
    2) వంగ మైదానం
    3) కొంకణ్ మైదానం
    4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం
43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
    1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
    3) కొంకణ్ తీరం 4) వంగ తీరం
44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
    1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
    2) పాల్‌ఘాట్, పెన్‌కోట్లై ఖాళీ ప్రదేశం
    3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
    4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్
45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
    1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
    3) మతేరాన్ 4) చికల్‌దానా
46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
    1) కొర్స్ 2) థరియన్
    3) కాయల్స్ 4) కోస్
47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
    3) ఒడిశా 4) కర్ణాటక
48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
    1) పంచమలై కొండలు
    2) షెవరాయ్ కొండలు
    3) పాలకొండలు 4) పళని కొండలు
49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
    1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
    2) కోరమండల్ తీరం
    3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం
50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
    1) కొంకణ్ మైదానం
    2) కెనరా మైదానం
    3) మలబార్ మైదానం
    4) వంగ మైదానం
51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
    1) కర్ణాటక 2) గోవా
    3) కేరళ 4) మహారాష్ట్ర
52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
    1) గూడూరు 2) గుడలూరు
    3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు
బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సులు:** బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?

1. **2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?**
   1) 2008 2) 2009
   3) 2010 4) 2011
2. **2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?**
   1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
   3) టోరాంటో 4) దుబాయ్
3. **2017 జూలై 15న ప్రతిష్టాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?**
   1) వీనస్ విలియమ్స్
   2) ఏంజెలిక్ కెర్బర్
   3) గార్బిన్ ముగురుజా
   4) కరోలిన్ వోజ్నియాకి
4. **2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?**
   1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
   3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ
5. **ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?**
   1) మార్చి 12 2) మార్చి 15
   3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15
6. **గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?**
   1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
   3) హేమంత్‌రావు
   4) రాజేంద్రసింగ్ బాబు
7. **2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్టాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?**
   1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
   3) అర్చనా వర్మ 4) బృందా మదన్
8. **కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?**
   1) నార్వే 2) బంగ్లాదేశ్
   3) యునైటెడ్ కింగ్‌డమ్
   4) నెదర్లాండ్స్
9. **బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?**
   1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
   2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
   3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
   4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా
10. **ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?**
    1) జనవరి రెండో గురువారం
    2) ఫిబ్రవరి రెండో గురువారం
    3) మార్చి రెండో గురువారం
    4) ఏప్రిల్ రెండో గురువారం
11. **ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
    1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
    3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో
12. **భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?**
    1) 1857 2) 1867
    3) 1877 4) 1887
13. **కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?**
    1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
    3) పాట్నా హైకోర్టు
    4) గుజరాత్ హైకోర్టు
14. **ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?**
    1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
    3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ
15. **న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన**



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?
    1) శకుంతల 2) అహల్య
    3) దమయంతి 4) సరస్వతి
16. **మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?**
    1) ఫోర్డ్ 2) వోల్వో
    3) జనరల్ మోటార్స్ 4) టయోటా
17. **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?**
    1) ఆల్మటి, కజకిస్థాన్
    2) లాగోస్, నైజీరియా
    3) కరాచీ, పాకిస్థాన్
    4) బుకారెస్ట్, రుమేనియా
18. **ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?**
    1) చెన్నై 2) ముంబై
    3) బెంగళూరు 4) న్యూఢిల్లీ
19. **ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?**
    1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
    3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్
20. **భారత్‌లో పర్యటించిన షాకతాలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి**
    1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
    3) ఆర్మీనియా 4) మారిషస్
21. **ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?**
    1) స్వీడన్ 2) నార్వే
    3) నెదర్లాండ్స్ 4) జర్మనీ
22. **కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?**
    1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
    3) సామాజిక సేవ 4) ప్రజా సేవ
23. **ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?**
    1) 31 2) 41 3) 33 4) 43
24. **ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?**
    1) అమెజాన్ 2) ఒరాకిల్
    3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే
25. **ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)**
    1) కిరణ్ మజుందార్ షా
    2) చందా కొశ్చర్
    3) సావిత్రి జిందాల్
    4) అరుంధతీ భట్టాచార్య
26. **ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?**
    1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
    3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిందా గేట్స్
27. **ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?**
    1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
    3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్
28. **'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?**
    1) మహారాష్ట్ర 2) తెలంగాణ
    3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్
29. **2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?**
    1) పనాజీ 2) న్యూఢిల్లీ
    3) వారణాసి 4) భోపాల్
30. **2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?**
    1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
    3) ఆదిత్య పూరి 4) దీపక్ మిశ్రా
31. **భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?**
    1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
    3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టోరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

వ్యవసాయ బావిలో దూకి మహిళ ఆత్మహత్య

మల్లాపూర్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలంలోని గొర్రెపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావిలో దూకి వేంపల్లి గ్రామానికి చెందిన నూనె శాంత (35) అనే మహిళ ఆత్మహత్యచేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ శనివారం రాత్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శాంతగత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాదపడుతూ తీవ్ర మనోవేదనకు గురి అయి జీవితంపైవిరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె భర్త శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ వివరించారు.

బోరుబావికి నిధులు మంజూరు

మెట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: పట్టణంలోని 4వ వార్డు పోచమ్మ వాడకు చెందిన మహిళలకు నూతన బోరుబావి నిర్మాణం కోసం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదివారంనిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన బోరుబావి నిర్మాణానికి అవసరమైన రూ1 లక్షకు సంబంధించిన ప్రొసిడింగ్‌ను వార్డు మహిళలకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు నిధులుమంజూరులో కోరుట్ల నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు శ్రీదేవి, జిట్టవేని లక్ష్మి, కనకమ్మ, బాగ్య, రాధా, భవిత, ముత్తమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి పోరాటం

– జగిత్యాల నియోజక వర్గ బీసి విద్యార్థి సంఘం అధ్యక్షులు



ఆలయంలో పూజల అనంతరం మాట్లాడుతున్న లక్ష్మణ్

జగిత్యాల, డిసెంబర్ 31 మనం న్యూస్ : బీసీ విద్యార్థుల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేస్తుంటానని జగిత్యాల నియోజకవర్గ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు తోట లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఆయన పెంబట్లలోని శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిసీ విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటానన్నారు. విద్యార్థులు చదువులో శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈయన వెంట గాజెంగి రాజు, బింగి శ్రీనివాస్, తోట రాము, పూదరి జలపతి, బొమ్మకంటి ప్రమోద్, రంజిత్, హరీష్, మహేష్ తదితరులు ఉన్నారు.

ఎస్పీ అనంతశర్మ పర్యవేక్షణ

మల్లాపూర్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండలకేంద్రంలో స్థానిక మసీదు పరిసర ప్రాంతాలనుజిల్లా ఎస్పీ అనంతశర్మ రెండవ రోజు పవ్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరగకుండా సహకరించిన మత పెద్దలకు, గ్రామస్థులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. అనంతరం వారికి కావాల్సిన గ్రంధాలు, సాహిత్యం మొదలైనవి అడిగి తెలుసుకొని వాటినిఅందిస్తామన్నారు. ఈయన వెంట పోలీసు సిబ్బంది, ముస్లీం మత పెద్దలు ఎంఎ సత్తార్, మండలాధ్యక్షుడు హైదర్ తదితరులున్నారు.

ప్రారంభమైన న్యూ ఇయర్ సంబరాలు

- కిటకిటలాడిన బేకరీలు, వైన్ షాప్‌లు

జగిత్యాల, డిసెంబర్ 31(మనం న్యూస్)ః ఆంగ్ల సంవత్సరాది న్యూ ఇయర్ వేడుకల నిర్వహణ కోసం యువత పోటీ పడ్డారు. ఉదయం నుండే తమ ప్రణాళికలు రూపొందించుకుని అందుకు తగ్గట్టుగా సరంజామాలు సిద్ధం చేసుకున్నారు. న్యూ





ఇయర్ ప్రారంభ సమయంలో కేక్ కట్ చేసి స్నేహితులకు, సన్నిహితులకు న్యూ ఇయర్(విషెష్) శుభాకాంక్షలు తెలిపేందుకు సిద్ధమౌతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం జగిత్యాల పట్టణంలోని బేకరీలు యువతీ, యువకులతో కిటకిట లాడాయి. మిఠాయిలు, తిను బండారాల దుకాణాలు యువకులతో సందడిగా మారితే మరో పక్క వైన్ షాప్‌లు 31 సంబరాలకు వేదికలుగా నిలిచాయి. దీంతో పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా 31 వేడుకలకు యువత సిద్దమైంది.

రాష్ట్ర బీజేపీ దళిత మోర్చా కార్యవర్గ సమావేశాలు

వేములవాడ, డిసెంబర్ 31, మనం న్యూస్ః ఈ నెల 5, 6 తేదిల్లో బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సమావేశాలు వేములవాడ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని భీమేశ్వరగార్డెన్‌లో రెండు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి చింత సాంబమూర్తి, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సుగుణాకర్‌రావు, జాతీయ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ చిన్నారాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని రామకృష్ణ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

దుశ్చర్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు తాజోద్దీన్

మల్లాపూర్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని మసీదులో అక్రమంగా చొరబడిమత గ్రంధాలను తగలబెట్టిన దుండగులను పోలీసులు వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలనిటిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు తాజోద్దీన్ అన్నారు. ఈసందర్భంగా ఆదివారం స్థానికమసీదును సందర్శించి మత పెద్దలతో మాట్లాడారు. పవిత్రమైన మసీదులో చొరబడి తమ స్వార్థంకోసం దుండగులు ఇలాంటి సిగ్గుమాలిన చర్యకు పాల్పడడం వారి మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.కుల మతాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతమయ్యే అవకాశంఉందని పోలీసులు ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. ఈయన వెంట మండలాధ్యక్షుడుగొల్లపెల్లి రామాగౌడ్, సోషల్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరి రాజేంధర్‌గౌడ్,మండల అధికార ప్రతినిధి మిణుగు చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, ముస్లీం మతపెద్దలు ఉన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన జిల్లా కార్యవర్గం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 31 (మనం న్యూస్)ః బీసిల సమస్యలపై సమర భేరి మ్రోగించిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్‌ను ఆదివారం జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బిసి విద్యార్థి మహా గర్జనలో బిసిల సమస్యలపై గళమెత్తారన్నారు.ఈకార్యక్రమంలో గాజుల నాగరాజు, చింతల గంగాధర్, రాష్ట్ర నాయకులు మోత్కూరి సుధీర్ కుమార్, యువజన నాయకులు బొట్ల నాగరాజు, విద్యార్థి సంఘ అధ్యక్షుడు మారవేణి శివ క్రాంతి, సంగని శివతేజ, సురేష్‌లు పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

పశువులకు టీకాలు..



పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ దన్‌రాజ్

బెజ్జూర్, డిసంబర్ 31, మనం న్యూస్ : బెజ్జూర్ మండలంలోని సల్లుగపెల్లి గ్రామంలో పశువైద్యాదికారి దన్‌రాజ్ ఆద్వర్యంలో ఆదివారం పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేశారు. 354 పశువులకు ఈ టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ముందస్తు జాగ్ర త్తల్లో భాగంగా ఈ టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని గ్రామాల్లో పర్యటించి పశువులకు గాలికుంటు వ్యాది టీకాలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విశ్వేశ్వర్, రైతులు ఉన్నారు.

బీజేపీలో చేరిన దొన్‌పాల్ గ్రామ యువకులు

మోర్తాడ్, డిసెంబర్ 31, మనం న్యూస్: మోర్తాడ్ మండలం దొన్‌పాల్ గ్రామానికి చెందిన గ్రామ యువకులు బీజేపీ పార్టీలో చేరారు. ఆదివారం బీజేపీ మాజీ అధ్యక్షుడు పెద్దొల్ల గంగారెడ్డి ఆధ్వర్యంలో దొన్‌పాల్ గ్రామానికి చెందిన యువకులు పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో ప్రకాష్, మహేష్, గంగాధర్; శ్రీనివాస్, ప్రేమ్‌సాయి, అనిల్; సురేష్; శ్రీకాంత్; వినిత్; అరుణ్, గంగాప్రసాద్; పవన్; మహేష్; పృధ్వీ, వినోద్, పలువురు పార్టీలో చేరిన వారికి పెద్దొల్ల గంగారెడ్డి కండువాలు వేపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రెంజర్ల గంగారాం, కిషన్‌మోర్చ కార్యదర్శి నోముల ముత్యంరెడ్డి, ఒల్లెం సంతోష్, లింగాల రామాగౌడ్; బీజేపీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, గంగాస్వామి, తోట ఈశ్వర్; శ్రీనివాస్; సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, దళిత మోర్చఅధ్యక్షుడు నవీన్; సాయన్న, సంపత్; బోగ దేవేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరాంపూర్‌లో అమ్మవారికి రూ. లక్ష విరాళం

మోర్తాడ్, డిసెంబర్ 31, మనం న్యూస్: మోర్తాడ్ మండలం తాళ్లరాంపూర్ గ్రామంలోని శుక్రవారం అమ్మవారి గుడి వద్ద మరుగుదొడ్డి నిర్మాణం కొరకు లక్ష రూపాయల విరాళం అందజేశారు. గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం ముంబాయి వారు గ్రామాభివృద్ధి కమిటీకి లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంబాయిలతోని తాళ్లరాంపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తొటికొండ భూమేశ్వర్; సెక్రెటరీ బండి లింబాద్రి, బండి లింబాగిరి, కట్కం నాగేష్, కట్కం గంగాధర్, శివరాం, రవిందర్; సురేష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అశోక్‌యాదవ్; దేవదాస్, చాకల సాయన్న, గడ్డం మోహన్‌రెడ్డి, భూమయ్య, సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పూర్ణనందం, తాళ్ళరాంపూర్ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్న తిరుపతిరావు కమిటి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎం విఠల్



మాట్లాడుతున్న పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎం విఠల్

కామారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజులు దోపిడి అధ్యాయనానికై నియమించిన తిరుపతిరావు కమిటిని వెంటనే రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎం విఠల్ డిమాండ్ చేశారు. భిక్నూర్ మండలంలో పిడిఎస్‌యు ముఖ్యకార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి రావు కమిటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్నారు. అధిక ఫీజులు వసూలు చేసేందుకు పచ్చ జెండా ఊపారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను భరించలేక విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళనలు నిర్వహిస్తే ఫీజుల అధ్యాయనానికై తిరుపతి రావు అధ్యక్షత కమిటి ప్రభుత్వం నియమిస్తే ఆ కమిటి అందుకు భిన్నంగా వ్యవహరించిందని అన్నారు. ఇప్పటికైనా పెరిగిన ఫీజులు భరించలేని విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతే తిరుపతి రావు కమిటి మాత్రం ప్రతి సంవత్సరం 10 శాతం ఫీజులు పెంచుకోవచ్చు అని సూచించడం సిగుగ చేటన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు మండల అధ్యక్షులు సురేర్, కార్యదర్శులు అమీర్, వెంకుల్, సమీర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్
- ఘనంగా ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్భావ దినోత్సవం



ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

కామారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దానిలో భాగంగా ఎస్ఎఫ్ఐ జెండాను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎస్ఎఫ్ కన్వీనర్ సునీత అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970 సంవత్సరంలో కేరళ రాష్ట్రంలో త్రివేంద్రం నగరంలో ఈ దేశంలో ఉన్న ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యలతో, అధ్యాయనం పోరాటం నినాదంతో ఏర్పడిందని ఎస్ఎఫ్ఐ జెండాను భూజన వేసుకొని విద్యార్థుల సమస్యలపై గత 48 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి ఎందరో విద్యార్థులు అమరవీరులు అయ్యారని వారి స్ఫూర్తితో నేటి విద్యార్థులు విద్యరంగా సమస్యల పరిష్కారానికై అందరికి సమాన విద్య కోసం కామన్ సంఖ్యలో ఉన్న విద్యార్థులకు ఏ సమస్యలు వచ్చిన వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడే దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యాక్షులు వై.ప్రశాంత్, హెచ్.రవికుమార్, సహాయ కార్యదర్శి ఎం.ప్రభాకర్, నాయకులు హరీష్, సమీర్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

బైపాస్‌రోడ్డుకు రూ.65 లక్షలు నిధుల మంజూరు

భీమ్‌గల్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని ముచ్కూర్ రోడ్డు వద్ద నుంచి బడాభీమ్‌గల్ రోడ్డు వరకు ఉన్న బైపాస్ రోడ్డుకు 65 లక్ష రూపాయలతో సీసీరోడ్డుకు బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి నిధులు మంజూరు చేయడంతో భీమ్‌గల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సీహెచ్. గంగాధర్, ప్రధానకార్యదర్శి సున్నపు ఓంకార్, ఉపాధ్యక్షుడు మూత లింబాద్రి, నల్లూరి లింబాద్రి, లక్ష్మణ్, అశోక్‌లు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుణవీర్‌రెడ్డి, జిల్లా నాయకులు దర్మనాయక్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మగుట్టపై ఆంనేయస్వామి పాలాభిషేకం

భీమ్‌గల్, డిసెంబర్ 31, మనం న్యూస్: మండల కేంద్రంలోని మోతె రోడ్డు మార్గంలో ఉన్న విశ్వకర్మగుట్టపై ఆదివారం ఉదయం విశ్వకర్మ భగవన్ పూజారి విఠలచారి పూజలు నిర్వహిస్తూ ఆంనేయస్వామికి పాలాభిషేకం ఘనంగా చేయడం జరిగింది. ఆంజనేయస్వామికి పంచామృతంతో పాలాభిషేకం, పూజలు చేస్తూ స్వామివారికి పప్పు, బెల్లంతో నైవేద్యంగా సమర్పించారు. విశ్వకర్మ భగవన్ దర్శనం కోసం భక్తులు హాజరై భగవన్‌ను, ఆంజనేయస్వామిని దర్శనం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజన్న, శ్రీపాద రాములు, మెండోర రాజన్న, గంగాధర్, శ్రీనివాస్, ఎం.గోవర్ధన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక

ఆర్మూర్ ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్: తెలంగాణ సామాజిక ప్రజా సంఠల ఐక్య వేదిక ఆర్మూర్ మండల సదస్సు సీవీఆర్ కాలేజీ ఆధ్వర్యంలో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు పి.వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎ.రమేష్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కెసీఆర్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తుందని, ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏరుకల సంఘం జిల్లా కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, గిరిజన సంఘంనాయకులు లాల్యానాయక్, విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు రాజేందర్; పద్మశాలి సంఘం నాయకులు గుండెటి శంకర్, , ఒడ్డెర సంఘం నాయకులు బొంత మత్తయ్య, పెంటకు యూనియన్ నాయకులు టి.భూమన్న, భవన నిర్మాణ సంఘం నాయకులు జి.కిషన్, రైతు సంఘం నాయకులు రాజన్న, రాజమౌళి, కెవీపీఎస్ జిల్లా నాయకులు రవి, మోచి సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ; రాములు, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా తెడ్డు అశోక్ ఎన్నిక

భీమ్‌గల్, డిసెంబర్ 31, మనం న్యూస్: భీమ్‌గల్ పట్టణంలోని ఎర్రొడిగల్లీ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా జవ్వ అశోక్‌లు ఆదివారం ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులు వెంకట్ రావు ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో ఎర్రొడిగల్లీ మున్నూరుకాపు సంఘం మాజీ కార్యవర్గ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీసీరోడ్లకు భూమిపూజ చేసిన మున్సిపల్‌చైర్మన్

ఆర్మూర్ ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్: ఆర్మూర్ పట్టణంలోని 9 వార్డులో కాలనీ వాసులకు స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు ఆదివారం అవగాహన కల్పించారు.14వ ఆర్ధిక సంఘం నిధుల నుంచి 5 లక్షల రూపాయలతో సీసీరోడ్డు పనులు చేపట్టడం జరిగింది. అలాగే 8 వ వార్డులో సీసీ డ్రైనేజి పనులను 2 లక్ష రూపాయలతో కౌన్సిలర్‌తో పోలమధుకర్ కలిసి ప్రారంభించారు. అలాగే ఆరు కోట్ల నిధులతో రెండు లక్షలు సీసీ డ్రైనేజి పనులకు మున్సిపల్ చైర్మన్ స్వాతి సింగ్ బబ్లుకొబ్బరికాయకొట్టిపనులనుప్రారంభించారు.

8వార్డులో స్వచ్ఛ భారత్

ఆర్మూర్ ప్రతినిధి, డిసెంబర్ 31, మనం న్యూస్: ఆర్మూర్ పట్టణంలోని కమలనెె ప్రాకాలనీలో 8 వార్డులో స్వచ్ఛ ఆర్మూర్ స్వచ్ఛ భారత్ 10 వారాలుగా కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని కమ్యూనిటీ హాల్ భవనం నుంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతంలో చెత్తచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సుంకె శ్రీనివాస్, ప్రతినిధులు అబుల్ హుస్సెన్, గంగామోహన్‌రెడ్డి, దొండి కుమార్; విజయ్, సాగర్; శైలజ, నిఖిత,పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శాట్స్ చైర్మన్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర కాలమాని (క్యాలెండర్) ను ఎల్.బి.స్టేడియంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం యొక్క 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాయమ ఉపాధ్యాయులకు ఒరిఎంటేషన్ తరగతులను ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తామని, వ్యాయమ విద్య అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. ప్రతి పాటశాలలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులను, క్రీడా సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు.

వ్యాయమ విద్య ఉపాధ్యాయులు ప్రతి పాటశాలలో తమకున్న వనరులు, వసతులు, ఉన్న సదుపాయాల ద్వారా, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనీ, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుండి మట్టిలోని మనిక్యలను వెలికితీసి భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే విధంగా తీర్చి దిద్దాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 3,900 మంది ప్రభుత్వ వ్యాయమ విద్య ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలనీ శాట్స్ చైర్మన్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు డా. యస్.సోమేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బి.రాఘవ రెడ్డి, సలహాదారు డా. బాలరాజ్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



కాసాని క్రిష్ణ ముదిరాజ్ స్మారక అకాడమీని

ప్రారంభించిన గేహ్లాట్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: కాసాని క్రిష్ణ ముదిరాజ్ స్మారక కబడ్డీ అకాడమీని ఆదివారం ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ కబడ్డీ ఫిడరేషన్, ఏషియన్ ఫెడరేషన్ అధ్యక్షులు జే.ఎస్. గేహ్లాట్ అకాబమీని ఆరంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెంగాణ శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, డా. మృదుల్ భదురియ, జగదీశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో 'టీఎంఆర్ టెర్రైన్'

హైదరాబాద్: సదా కస్టమర్ల సంతృప్తికి అంకితమైన టీఎంఆర్ గ్రూప్ కంపెనీకి చెందిన టీఎంఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ 'టీఎంఆర్ టెర్రైన్' పేరుతో తమ తదుపరి తరానికి చెందిన శాటిలైట్ టౌన్‌షిప్‌ను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ వద్ద కిషన్ నగర్‌లో నూతనంగా ప్రారంభిస్తున్నది. ఈ సందర్భంగా టీఎంఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి జీవనశైలి మరియు మౌలిక సదుపాయాలతో పాలు అన్ని ప్రామాణిక సదుపాయాలను అందించే విధంగా టీఎంఆర్ టెర్రైన్‌ను రూపొందించామన్నారు. ఈ గ్రూప్‌కు చెందిన కంపెనీ అయిన టీఎంఆర్ టెర్రైన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ తన కస్టమర్లకు నాణ్యమైన సేవలతో పాటు ప్రపంచ స్థాయికి సరిసమానమైన సదుపాయాలతో రూపు దిద్దుకున్న ప్రాజెక్టులను అందించడం ద్వారా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుందని చెప్పారు.

చెన్నైపై హైదరాబాద్ విజయం

ఆల్ ఇండియా సబ్‌జూనియర్ నేషనల్ క్రికెట్ లీగ్




బెంగళూరు: ఆల్ ఇండియా సబ్ జూనియర్ నేషనల్ క్రికెట్ లీగ్‌లో భాగంగా చెన్నైతో జరిగిన టి20 మ్యాచ్‌లో హైదరాబాద్ ఘన విజయం సాధించింది. సీ.హెచ్. అక్షయ్ ఆల్‌రౌండర్ ప్రదర్శనతో హైదరాబాద్ సునాయసంగా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. మొదట అక్షయ్ బౌలింగ్‌లో (2/5) మెరువగా, అనంతరం బ్యాటింగ్‌లో కూడా కీలకమైన 15 పరుగులు చేశాడు. దీంతో హైదరాబాద్ 5 వికెట్లతో విజయం నమోదు చేసుకుంది. హైదరాబాద్‌కు ఇది వరుసగా రెండో విజయం. ఆదివారం ఇక్కడ జరిగిన టి20 మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు హైదరాబాద్ బౌలర్ల దాటికి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 68 పరుగులే చేయగలిగింది. పొదుపుగా బౌలింగ్ చేసిన సీ.హెచ్. అక్షయ్ 5 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. మరోవైపు హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ నాగ్ ఆరు పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన హైదరాబాద్ తడబడింది. వెనువెంటనే వికెట్లు చేజార్చుకుంది. కానీ చివర్లో అక్షయ్ (15), రాహుల్ రెడ్డి (15 నాటౌట్)లు రాణించారు. దీంతో హైదరాబాద్ 8.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 69 పరుగులతో విజయం సాధించింది. ఆల్‌రౌండర్ సీ.హెచ్. అక్షయ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

కూకట్‌పల్లిలో లింగాయత్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జూపల్లి

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: కూకట్‌పల్లిలోని వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ని స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. లింగాయత్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు రుద్రమదేవి, రామాలయం ఛైర్మన్ ఆనందరావు, సంఘం అధ్యక్షుడు జి.నాగేంద్రప్ప, జి.మల్లికార్జున పాల్గొన్నారు.



అర్థరాత్రి రోడ్డు పనులను పరిశీలిస్తున్న గాంధీ

అర్ధరాత్రి ఎమ్మెల్యే గాంధీ ఆకస్మిక తనిఖీలు

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శనివారం అర్ధరాత్రి పలు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో రూ. 1.50 కోట్ల వ్యయంతో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో అనుసరిస్తున్న నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భవిష్యత్ అవసరాల రీత్యా రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ట్రాఫిక్ సమస్య నివారణ కోసం నాణ్యతతో కూడిన రోడ్లు అవసరమని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయో లేదో తెలుసుకోవటం కోసమే ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తున్నానని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించటం కోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏఈ హేమునాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

ఆస్‌బెస్టాస్‌కాలనీవాసులతో సమావేశం

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. గత కొంతకాలంగా తాము ఎదుర్కొంటున్న ఇళ్ల సమస్య, రిజిస్ట్రేషన్ల సమస్య గురించి స్థానికులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే సమస్యకు పరిష్కారం చూస్తామని తెలిపారు. స్వార్థపరుల చేతిలో మోసపోవద్దని, అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని స్థానికులకు సూచించారు. టీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, భద్రయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ పర్యటన



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఆల్విన్‌కాలనీ రెండో ఫేజ్‌లో డ్రైనేజీ రోడ్డుపైన ప్రవహిస్తుందని కాలనీవాసులు తెలపటంతో ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

గిరిజన విద్యార్థులకు రగ్గుల పంపిణీ

- భయంకర చలిని తట్టుకునేందుకు ఉలెన్ రగ్గులు
- 2121 మంది విద్యార్థులకు రెండు పడకల మంచాలు
- 36 ఆశ్రమ పాఠశాలలకు ప్రయోగశాలల మెటీరియల్
- 3760 మందికి పరుపులు



విద్యార్థులకు ఉలెన్ దుప్పట్లు పంపిణీ చేస్తున్న డిటిడివో, ఏటిడివోలు



ప్రయోగ శాల మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏటూరునాగారం డిశంబర్ 31ః మనం న్యూస్ః ప్రతి సంవత్సరం శీతాకాలం ప్రారంభం నుండి విత రీతంగా చలి పెడుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఐటిడిఏ పరిదిలోని ఆశ్రమ, వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉలెన్ రగ్గుల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో జయశంకర్ జిల్లాలోని గిరిజన విద్యార్థులకు ఉలెన్ రగ్గులు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. కాగా 12 వసతి గృహాలు, 37 ఆశ్రమ పాఠశాలలోని మొత్తం 7396 మంది గిరిజన విద్యార్థులకు ఉలెన్ రగ్గులు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్బంగా ఐటిడిఏ డిటిడివో మంకిడి ఎర్రయ్య స్తానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్తుల ఆరోగ్య రీత్యా రగ్గులను పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విదంగా 36 ఆశ్రమ పాఠశాలకు ప్రయోగశాలల మెటీరియల్‌ను అందచేస్తు న్నామన్నారు. 4059 మందికి రెండు పడకల మంచాలు అవసరముండగా ప్రస్తుతం 2121 మంచాలు వచ్చాయని తెలిపారు. అదే విదంగా 3760 మందికి పరుపులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా విదార్థులకు నాణ్యమైన విద్యనందించాల నే నేపథ్యంలో మన టీవి కార్యక్రమం ద్వారా 49 టీవీలు మంజూరు చేసి విద్యాభోదన పాఠ్యాంశాల ద్వారా విద్యాభోదన చేయన్నట్లు తెలిపారు. ఇప్పటికే మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి, చుంచుపల్లి, తిమ్మంపేట, ఏటూరునాగార మండలలోని చిన్నబోయినపల్లి, ఏటూరునాగారం, తాడ్వాయి మండలంలోని జగ్గన్నపేట, పాఠశాలలో టివీలు అమర్చినట్లు తెలిపారు. అదే విదంగా 3 వందల మంది విద్యార్థులుంటే రూ. 50 వేల విలువైన ప్రయోగశాలల పరికరాలు, 2 వందల మంది లోపు ఉంటే రూ.30 వేలు విలువగల పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 1206 డ్యూయల్ డెస్కులు వచ్చాయని త్వరలో వాటిని కూడ పాఠశాలలకు, వసతి గృహాలక పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్బంగా తాడ్వాయి, వెంకటాపురం ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల వర్కర్లకు శనివారం అందించామనానరు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ:



డిటిడివో మంకిడి ఎర్రయ్య

గిరిజన సంక్షే మ శాఖ పరిది లో ని ప్రభుత్వ ప్రాథ మిక పాఠ శాల (జిపిఎస్) వి ద్యార్తులకు ఏక రూప దుస్తులు పం పిణీ చేయను న్నట్లు డిటి డివో మంకిడి ఎర్రయ్య తెలిపారు. గత మూడు సంవ త్సరాలుగా జిపి ఎస్ విద్యార్థులకు ఏకరూ ల దుస్తులు పంపిణీ చేయడంలేదని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలకు గ్రంథాయాలకు కావాల్సిన పుస్త కాలను కూడ అందిస్తున్నామన్నారు. విద్యార్తులకు పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేస్తున్నా మన్నారు. ఆహారం, ఆరోగ్యం విషయంలో ఎవరైనా వార్డెన్‌లు నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏటిడివో క్షేత్రయ్య, ఐటి డిఏ డిప్యూటి డిఈవో నర్సింహ, సిబ్బంది మైనర్‌బాబు, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

పిహెచ్‌సిలో రెగ్యులర్ వైద్యులను నియమించాలి

- రెగ్యూలర్ ఉద్యోగులు లేక ఇబ్బందుల్లో రోగులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- అనారోగ్యంతో బాధ పడుతున్న పల్లె ప్రజలు



బ్రాహ్మణపల్లిలో వైద్యులు లేక తెరుచుకోని పిహెచ్‌సి కేంద్రం

మంగపేట డిశంబర్ 31ః మనం న్యూస్ః మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెగ్యూలర్ వైద్యులు లేక రోగులు అరిగోస పడుతున్నారు. అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు ఉంటున్నారు, రోగులకు వైద్యం చేసేందుకు ఒక్కరు కూడ అందుబాటులో లేక పోవడంతో పల్లె ప్రజలు అనారోగయంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన 8 నెలలుగా వైద్యులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. ఫార్మసిస్టులు, కిందిస్తాయి సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. మండలలో మరోక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బ్రాహ్మణపల్లిలో ల క్షల రూపాయల వెచ్చించి నిర్మిం నప్పటికి అదికారికంగా పూర్తి స్తాయి లో ప్రారంభించలేదు. బుధ, గురువారాలలో చిన్న పిల్లలకు నెల వారీ ఇంజక్షన్లు తప్ప ఎలాంటి వైద్యం అందించేందుకు సిబ్బందిగానీ, వైద్యులు గానీ లేక పోవడతో చుట్టుపక్కల గిరిజన గ్రామాల నుండి వచ్చే ప్రజలు, రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ ప్రజలు వైద్యం అందక ఇన్ని ఇబ్బందులు పడుతున్నా సంబందిత ఉన్నత స్తాయి అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకపొవడంలో దారుమంటున్నారు. ఇప్పటికైనా అధికారలు, నాయకుఉ స్పందించి మండలంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని స్తానికులు కోరుతున్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే సతీమణి పరామర్శ



మహదేవ్‌పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్ ః మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాసు మధనమ్మ కుటుంబ సభ్యులను మంథని ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సతీమణి పుట్ట శైజల ఆదివారం పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం మహదేవ్‌పూర్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో తంగళ్ళపల్లి శ్రీనివాస్ మతి చెందిగా మృతుని కూతురు తంగళ్ళపల్లి రయ్యా ను పరామర్శించి ,ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ తల్లీ,తండ్రులను కోల్పోయి అనాథ గా మారిన రమ్యకు అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ టిఆర్ఎస్ మండలాధ్యక్షులు,సింగిల్ విండో చైర్మెన్ శ్రీపతి బాపు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మహేష్, యుగేందర్, మధు తో పాటు తదితరులు ఉన్నారు.

వాసవిక్లబ్ అధ్యక్షుని ఎన్నిక

చిట్యాల/మనంన్యూస్ఃడిసెంబర్31,మండలంలోని నైన్‌పాక గ్రామంలోని వాసవిక్లబ్ శ్రీరామలింగేశ్వరస్వామి మండల అధ్యక్షునిగా నూకవీరయ్యను ఎన్నుకున్నట్లు డిప్యూటి గవర్నర్ అడ్డగూడి రాజేందర్ తెలిపారు.ప్రదానకార్యదర్శిగా కొమురవెళ్ళి రాజు,కోశాధికారి చిన్నాల రమేష్,ఉపాద్యక్షులు భూపతి వేణు,సహాయకార్యదర్శి అకినెపల్లి మదునయ్య,ప్రచార కార్యదర్శి తనుకు శ్రీనివాస్,లను ఏకగ్రావంగా ఎన్నుకున్నట్లు జోన్ చైర్మన్ గౌరిశెట్టి తిరుపతి తెలిపారు.

వణికిస్తున్న చలిపులి

దినదినం తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలు



చలి మంటలు వేసుకున్న దృశ్యం

మహదేవ్‌పూర్,డిసెంబర్ 31,మనం న్యూస్ః దిన దినం తగ్గుతున్న ఉష్ణోగ్రతలతో చలి విజృంభిస్తున్నది. మండలంలో గత వారం రోజుల కంటే చలి తీవ్రత ఎక్కువైంది.రోజు రోజు కు తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలకు తోడు గా అటవి ,గోదావరి ఈదురు గాలులతో ప్రజలు వణికిపోతున్నారు.చిన్నారులు,వృద్దులే కాకుండా యువతి,యువకులు సైతం చలికి గజగజ లాడుతున్నారు.చలి నుండి కాపాడుకోవ డానికి ప్రజలు నానా తంటాలు పడుతున్నారు.మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజలు, చిన్న చితక,ముసలి,ముతక చలి తీవ్రత నుండి ఉపశమనం పొందే ందుకు తెల్లవారు జామునా, సయంకాల సమయంలో వేళల్లో చలి మంటలు వేసుకుంటూ, వెచ్చదనాన్ని పోందుతున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్పీకర్

భూపాలపల్లి డిసెంబరు 31,మనం న్యూస్ ః భూపాలపల్లి మండల కేంద్రంలోని కాశీంపల్లి గ్రామానికి చెందిన మామిడి స్వామి గత కొంత కాలం ఆనారోగ్యంతో బాదపడుతూ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆదివారం నాడు శాసనసభాపతి సిరికొండా మదూసూదనా చారి పరామర్శించి ,ఆర్థిక సహాయం రూ.లు 4వేలు అందించారు.వారి కుటుంబసబ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి రవి, పట్టణ అద్యక్షులు క్యాతరాజు సాంబమూర్తి,మండల అద్యక్షులు మాందల రవిందర్‌రెడ్డి ,పైడిపెల్లి రమేష్, తాటి వెంకన్న, 19 వార్డు అద్యక్షులు మామిడి కుమార్,వేశాలరవి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతో ఉద్యోగాలలో రాణిస్తారు



సుబ్బారావు దంపతులను సత్కరిస్తున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

కరీంనగర్ బ్యూరో, మనం న్యూస్:ఉత్తమ సేవలో ఉద్యోగాలలో రాణిస్తారని, ఆపై అధికారుల మన్ననలు పొందుతారని కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. కలెక్టరేట్ సమావేవమందిరంలో జిల్లాలో ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేసి పదోన్నతిపై పదవీవిరమణ పొందిన పి సుబ్బారావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సుబ్బారావు చాలా మంచి ఆధికారి అని కొనియాడారు. తాను కరీంనగర్‌లో గతంలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన సమయంలోనూ..సుబ్బారావు సిపిడిగా కలిచి పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన సేవలు చిరస్మరనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపిడి పూర్ణచందర్ రావు, సిరిసిల్ల సిపిడి రాజు, భూపాలపల్లి వయోజనవిద్య ఉపసంచాలకులు శంకర్ తదిరులు పాల్గొన్నారు.

రైతుల దీక్షలకు కోదండరాం మద్దతు

భీమారం, డిసెంబర్ 31, (మనం న్యూస్) : భీమారం తాహసీల్దార్ కార్యాలయం ముందు గత 84 రోజులుగా భూములను వేరే వ్యక్తులు పట్టాలు చేయించుకున్నారని నిరవదిక దీక్ష చేస్తున్న రైతులకు జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కొదండరామ్ వారి సంపూర్ణ మద్దతూను తెలియజేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఈ విషయంపై వెంటనే స్పందించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వారు అన్నారు. ఈ విషయంపై రైతులకు న్యాయం జరిగేవరకు తన వంతు సహాయ సహకారులు అందజేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మంచిర్యాల జిల్లా జెఎసి అధ్యక్షులు గోనేశ్యాంసుందర్‌రావు, జిల్లా నాయకులతో పాటు రైతు జెఎసి నాయకులు అశోక్‌యాదవ్, కట్క్యూరి ప్రకాష్ రెడ్డి, ఆవిడపు సురేష్, కోట నాగభూషణంలు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లాలో పలువురు ఎస్సైలకు పదోన్నతులు

మంచిర్యాల ప్రతినిధి, డిసెంబర్ 31, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లాలో పోలీసుశాఖలో ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్నా ముగ్గురుఎస్సైలకు తెలంగాణ ప్రభుత్వం సిఐలుగా పదోన్నతి కల్పిస్తూ శనివారం రాత్రి ఉత్తుర్వులు జారీ చేసింది. రామగుండం కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్నా ఎస్సై గడిగొపుల సతీష్ మంచిర్యాల ట్రాఫిక్ సిఐగా పదోన్నతి పొందారు. అలాగే మంచిర్యాల ఎస్సై బుద్దెస్వామిని రామగుండం ట్రాఫిక్ సిఐగా పదోన్నతి ఇచ్చారు. ఇలాగే మందమర్రి పట్టణంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నా ప్రదీప్‌కుమార్‌ను ఆదిలాబాద్ రూరల్ సిఐగా పదోన్నతి కల్పించి, భాద్యతలు అప్పజేప్పారు.



ఎస్సై సతీష్



ఎస్సై బుద్దేస్వామి



ఎస్సై ప్రదీప్‌కుమార్

నేర నియంత్రణలో డీసీపీ పాత్ర కీలకమైంది



విజయేందర్‌రెడ్డి దంపతులను పూలవేసి సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

పెద్దపల్లి ప్రతినిధి, మనం న్యూస్:నూతనంగా ఏర్పడ్డ పెద్ద పల్లి జిల్లాలో నేరాల నియంత్రణలో పెద్దపల్లి డీసీపీ విజ యేందర్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని రామగుండం పోలీస్ కమీషనర్ విక్రమ్ జిత్ దుగ్గల్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నందన గార్డెన్‌లో ఆదివారం డీసీపీ విజయేంద ర్‌రెడ్డి పదవీ విరమణ విడ్కోలు సభ జరిగింది. ఈ సంద ర్భంగా పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు డీసీపీ సేవలను కొనయారు. ఈ కార్యక్రమానికి ము ఖ్య అథిధిగా పాల్గొన్న సిపి విక్రమ్ జిత్ దుగ్గల్ మాట్లాడు తూ డీసీపీ విజయేందర్‌రెడ్డి 32 ఏళ్ల పాటు పోలీస్ శాఖకు సేవలు అందించారన్నారు. ఆయన అనుభవం శాంతిభ ద్రతల విషయంలో ఉపయోగించుకుంటమన్నారు. సిసిటిఎస్ టెక్నాలజీలో ఆయనకు మంచి పట్టు ఉందన్నారు.

ప్రభుత్వ చీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ డీసీపీ విజ యేందర్‌రెడ్డిది పోలీసుశాఖలో సుధీర్ఘ అనుభవం ఉందన్నా రు. ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడు తూ.. ప్రశాంత వాతావరణంలో శాంతిబద్రతను కాపాడు తూ వచ్చారన్నారు. పదవీ విరమణ పోందిన విజయేందర్ రెడ్డిని మంథని, పెద్దపల్లి ఎమ్మెల్యేలు పుట్టమధు, దాసరి మనోహర్‌రెడ్డి, కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధి కారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.